



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 276 | ది. 11-1-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 276 | Date : 11-1-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


## ఉపాధి కల్పించేలా... ఆస్తులు సృష్టించేలా...

- స్వర్ణాంధ్ర సాధనకు జీ రామ్ జీ పథకాన్ని వేదికగా చేసుకోవాలి
- వ్యవసాయ పనులకు ఆటంకం కలగని విధంగా జీ రామ్ జీ అమలు
- బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్, మంత్రి దుర్గేష్ తో జరిపిన భేటీలో సీఎం చంద్రబాబు
- వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి ప్రచారానికి కూటమి కార్యాచరణ



**అమరావతి,జనవరి 10 (వార్తాప్రభ) :** పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు... గ్రామాల్లో ఆస్తులను సృష్టించేలా వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో తెచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్(గ్రామీణ్)- వీబీ జీ రామ్ జీ పథకంపై ప్రజలకు, లబ్దిదారులకు వివరించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఈ మేరకు శనివారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్, జనసేన తరపున మంత్రి కందుల దుర్గేష్ భేటీ అయ్యారు. ఈ భేటీలో జీ రామ్ జీ పథకం అమలు పైనా... ఈ పథకం ద్వారా రాష్ట్రానికి... పేదలకు ఎలాంటి మేలు జరుగుందన్న అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని తెచ్చింది. కొత్త మార్గదర్శకాల ద్వారా గతానికంటే 25 రోజులు ఎక్కువగా పేదలకు ఉపాధి కల్పించే అవకాశం లభించింది. దీంతో పాటు.. రైతులకు, వ్యవసాయ పనులకు ఇబ్బంది లేకుండా చూసేలా నిబంధనలు విధించింది. దీని వల్ల అటు కూలీలకు.. ఇటు రైతులకు మేలు జరిగేలా చూసింది. ఇప్పటి వరకు నరేగా పనుల్లో టీడీపీ హయాంలో మాత్రమే ఆస్తుల కల్పన జరిగింది. నరేగా పనుల్లో భాగంగా సుమారు 25 వేల కిలో మీటర్ల మేర రోడ్లు వేశాం. కానీ గత ప్రభుత్వం దీన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. గ్రామాల్లో ఆస్తుల కల్పనను నిర్లక్ష్యం చేసింది. ఇప్పుడు జీ-రామ్-జీ పథకాన్ని పక్కాగా ఇంప్లిమెంట్ చేయడం ద్వారా గ్రామాల్లో వివిధ రకాల వసతులు కల్పించవచ్చు. నరేగా పథకంతో పోలిస్తే... జీ-రామ్-జీ స్కీంలో అదనంగా ఇంకొన్ని పనులు చేసుకునే వెసులుబాటు ఉంది. సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాట్లను ఈ స్కీం పరిధిలోకి తెచ్చారు. ఇలాంటి వాటి వల్ల గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరుతాయి."అని సీఎం చెప్పారు.

**స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలకు అనుగుణంగా..** "రాష్ట్రాన్ని 10 సూత్రాల ఆధారంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఆ దిశగా పని చేస్తోంది. ఇప్పుడు నిర్దేశించుకున్న 10 సూత్రాల అమలుకు జీ-రామ్-జీ స్కీం ఉపయోగపడుతుంది. ఆయా సూత్రాల అమలుకు జీ-రామ్-జీ స్కీంలోని అంశాలు ఏ మేరకు ఉపకరిస్తాయో విశ్లేషించుకుని ప్రణాళికలు రూపొందించాలి. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలిగితే.. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయగలుగుతాం. ఈ స్కీంలో భాగంగా గ్రామాల్లో గోకులాలు నిర్మించుకోవచ్చు... ప్లాంటేషన్ చేసుకోవచ్చు... పశు గ్రాసం పండించుకుని ఉపాధి కల్పించవచ్చు. అలాగే ప్రతి ఇంటికి తాగునీరు అందించే జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార వంటి పథకాలను ఈ స్కీంకు అనుసంధానం చేయవచ్చు. పాఠశాలలు, ఆస్పత్రులు, కమ్యూనిటీ సెంటర్లు ఇలాంటి వాటిని నిర్మించుకోవడం లేదా రిపేర్లు చేసుకోవడం వంటి వాటి ద్వారా ఆస్తులను మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చు. ఇలా ప్రణాళికబద్దంగా వెళ్లడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులను ఈ స్కీం ద్వారా సమకూర్చుకునే అవకాశం ఉంటుంది.. అదే సమయంలో గ్రామ వికాసం సాధ్యమవుతుంది. గ్రామ సభల్లో ఏయే పనులు చేపట్టాలనే అంశంపై ఆమోదం తీసుకోవడం... అలాగే ఏయే రోజుల్లో పనులు చేపట్టాలనే విషయం మీద కూడా గ్రామ సభల్లో చర్చించి... గ్రామస్థుల సూచనలను పరిగణనలోకి తీసుకుని నోటిపై చేయాలి. అలాగే జీ రామ్ జీ స్కీం కింద ఎలాంటి పనులు చేపడుతున్నామనే విషయాన్ని ఆన్ లైన్లో పొందుపరచాలి. ప్రణాళిక బద్దంగా వికసిత భారత్, స్వర్ణాంధ్ర -- 2047 లక్ష్యాలు నెరవేరుతాయి. దీనిపై ఓ పక్క మూడు పార్టీలు ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తూనే.. మరోవైపు అసెంబ్లీలో కూడా చర్చ చేపడతాం. డిప్యూటీ సీఎంతో కూడా మూడు పార్టీలకు చెందిన నేతలు సమావేశమై.. ఆయన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## 33 కాదు...17 జిల్లాలు....
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్క్ జిల్లాలు..



**హైదరాబాద్,జనవరి 10 (వార్తాప్రభ) :** తెలంగాణా రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పడిన నాటికి 10 జిల్లాలు ఉండేవి. వాటిని తొలి ప్రభుత్వంగా అధికారం చేపట్టిన నాటి టీఆర్ఎస్ ఏకంగా 33 జిల్లాలుగా చేసింది. 2022 దాకా ఏపీ అయితే పదమూడు జిల్లాలతోనే ఉంది. భౌగోళికంగానే కాదు జనాభా పరంగా చూసినా ఏపీ కంటే చిన్నదిగా ఉన్న తెలంగాణా మూడు రెట్లు జిల్లాలు పెంచుకుని పోయింది అని అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. పైగా జిల్లాల ఏర్పాటుకు ఒక శాస్త్రీయత కానీ ప్రామాణికత కానీ లేదని కూడా చెప్పుకొచ్చారు. ఇక పేరుకు జిల్లాలు అని ప్రకటించారు కానీ ఈ రోజుకీ అనేక చోట్ల బాలారిష్టాలు ఉన్నాయని పెద్దగా వేటికీ మౌలిక సదుపాయాలు లేవని కూడా అంటున్నారు. దాంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జిల్లాల విషయంలో సీరియస్ గానే ఆలోచిస్తోంది అని అంటున్నారు.

**జిల్లాల పునర్విభజనతో :** తెలంగాణాలో జిల్లాలను పునర్ విభజించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్ల నుంచి సమగ్రమైన నివేదికలను కోరుతోంది అని అంటున్నారు. అలా వచ్చిన నివేదికలను ఆసరాగా చేసుకుని ప్రజల అవసరాలు పాలనా పరంగా అనువుగా ఉండేలా జిల్లాల పునర్ విభజన చేస్తారు అని అంటున్నారు.

**మండలాలూ రెవిన్యూ డివిజన్లు :** ఇదిలా ఉంటే మండలాలు రెవిన్యూ డివిజన్ల విషయంలో కూడా విభజన అన్నది ఒక విధానం లేకుండా చేశారని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అందువల్ల వాటిని సైతం సరిచేయాలని చూస్తోంది. ఒక నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు జిల్లాలలో ఉన్నాయని కూడా గుర్తించారని చెబుతున్నారు. అలాగే ప్రజలకు పాలనాపరంగా ప్రభుత్వానికి ఇబ్బందులు వస్తున్నాయని గ్రహించే పునర్ విభజనకు పూనుకుంటున్నారు అని అంటున్నారు.

**పార్లమెంట్ కి ఒక జిల్లా :** తెలంగాణలో మొత్తం 17 ఎంపీ సీట్లు ఉన్నాయి. దాంతో ఒక పార్లమెంట్ కి ఒక జిల్లా వంతున 17 జిల్లాలుగా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు అని అంటున్నారు. ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలను ఈ విధంగా చేస్తే సగానికి సగం అవుతాయి. దాని వల్ల జిల్లాల విస్తీర్ణం పెరగడమే కాకుండా కనీసంగా ఆరేడు అసెంబ్లీ నియోజకవర్గాలు మండలాలు, రెవిన్యూ డివిజన్లు గుర్తించే సంఖ్యలో ఉంటాయని భావిస్తున్నారు. అంతే కాదు ఏ నియోజకవర్గానికి చెందిన మండలం దానిలోనే ఉంచడం అలాగే పాలనావసరాలకు తగినట్లుగా రెవిన్యూ డివిజనలు చేయడం వంటి కసరత్తు కూడా ప్రభుత్వం చేస్తుంది అని అంటున్నారు.

**పీవీ పేరు :** ఇక పీవీ పుట్టిన ప్రాంతాన్ని గుర్తిస్తూ ఆయన పేరుతో ఒక జిల్లాను కూడా ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నారు. తెలంగాణలోని హన్మకొండ జిల్లాలోని వంగర గ్రామం మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు పూర్వీకుల నివాస ప్రాంతం. ఆయన నిజానికి లక్నేపల్లి లో జన్మించినప్పటికీ, దత్తత తీసుకున్న తర్వాత ఆయన బాల్యాన్ని గడిపిన ముఖ్యమైన ప్రదేశంగా వంగర ఉంది. దాంతో ఆ ప్రాంతంలోకి వచ్చే జిల్లాకు పీవీ పేరు పెడతారు అని అంటున్నారు. మొత్తం మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకునే ఈ చర్యల మూలంగా తెలంగాణ లో శక్తివంతమైన పటిష్టమైన శాస్త్రీయమైన జిల్లాలు వస్తాయని అంటున్నారు. వాటి ద్వారా పాలన సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని కూడా చెబుతున్నారు.

## మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తత అవసరం

- శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడొద్దు
- కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**కాకినాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** శాంతి భద్రతల పరిరక్షణ వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉంటూ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని తెలిపారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. శనివారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూం, ఆఫీసర్స్ జిమ్ తదితర విభాగాలను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూంలో డయల్ 100 పని తీరుపై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులు ఫోన్ చేసినప్పుడు సాంకేతికత సాయంతో వారి లొకేషన్ ఎలా గుర్తిస్తారౌదగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఎలా చేరవేస్తారు.. తదితర అంశాలను పోలీస్ అధికారులు పవన్ కళ్యాణ్ కి వివరించారు. స్నేహపూర్వక సేవలు అందిస్తూ పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సూచించారు.

## భువనమ్మ మరో అరుదైన ఘనత.. సీఎం చంద్రబాబు ప్రశంసలు



**అమరావతి, జనవరి 10 (వార్తాప్రభ) :** ఏపీ సీఎం నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కించుకున్నారు. ప్రస్తుతం ఆమె హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నారా భువనేశ్వరికి ఇండియన్ డెయిరీ అసోసియేషన్ (సౌత్ జోన్) ప్రతిష్టాత్మక 'అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ల అవార్డును ప్రదానం చేసింది. డెయిరీ రంగంలో ఎన్నో ఏళ్లుగా చేస్తున్న విశేష సేవలు, రైతు కేంద్రిత విధానాలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. దీంతో ఈ విషయం ఏపీ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అవార్డు అందుకున్న అనంతరం నారా భువనేశ్వరి ఇండియన్ డెయిరీ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది పాడి రైతులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. రైతుల సహకారం లేకుండా ఈ స్థాయి సాధ్యం కాదని పేర్కొన్నారు. డెయిరీ రంగ అభివృద్ధి, నాణ్యమైన పాల ఉత్పత్తులు, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా భవిష్యత్తులో కూడా నిరంతరం కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. కాగా డెయిరీ పరిశ్రమలో నాణ్యత, పారదర్శకత, సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహిస్తూ హెరిటేజ్ ఫుడ్స్‌ను దేశవ్యాప్తంగా విశ్వసనీయ బ్రాండ్‌గా నిలిపేందుకు భువనేశ్వరి కీలక పాత్ర పోషించారు. పాడి రైతులకు న్యాయమైన ధరలు, సమయానికి చెల్లింపులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడం ద్వారా వారి ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టారు. మహిళా సాధికారతను డెయిరీ రంగంతో అనుసంధానిస్తూ ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను స్వయం ఉపాధి దిశగా నడిపిస్తూ, పాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌లో వారికి శిక్షణ ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేశారు. ఈ ప్రయత్నాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని డెయిరీ నిపుణులు ప్రశంసిస్తున్నారు.

**సీఎం చంద్రబాబు అభినందనలు..** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సతీమణి భువనేశ్వరిని హృదయపూర్వకంగా అభినందించారు. పాడి రైతుల అభ్యున్నతి, మహిళల సామాజిక-ఆర్థిక పురోగతికి ఆమె చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ అవార్డు భువనేశ్వరి వ్యక్తిగత కృషికే కాదు, ఆమెతో కలిసి పనిచేస్తున్న మొత్తం బృందానికి దక్కిన సరైన గుర్తింపని వ్యాఖ్యానించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది పాడి రైతుల కష్టపడి చేసిన శ్రమను కూడా ఈ పురస్కారం ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

## 'స్త్రీశక్తి'తో మహిళలకు భద్రతతో కూడిన ప్రయాణం-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**పెనుకొండ/రొద్దం/శ్రీసత్యసాయి, జనవరి 10 (వార్తాప్రభ) :** ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వ పథకాల అమలును తెలుసుకునే క్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత శనివారం శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల కేంద్రం నుంచి హిందూపురం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా 'స్త్రీ శక్తి' పథకం కింద కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై మంత్రి సవిత మహిళా ప్రయాణికులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత ప్రయాణం వల్ల రోజువారీ ఖర్చులు తగ్గాయని, ఉద్యోగాలు, వైద్య అవసరాలు, విద్య తదితర పనుల కోసం సులభంగా ప్రయాణించగలుగుతున్నామని మహిళలు మంత్రికి వివరించారు. మహిళల ఆర్థిక భద్రత, స్వావలంబన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' పథకం మహిళల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొస్తోందని మంత్రి సవిత ఈ సందర్భంగా తెలిపారు. మహిళలు స్వేచ్ఛగా, భద్రంగా ప్రయాణించే అవకాశం కల్పించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశ్యమని ఆమె పేర్కొన్నారు.


**మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు**

O. S. No: 66/2022

Between:

మిరియాల నాగరాజ -----వాది

And

చాపా కృష్ణ మోహన్ ------ప్రతివాది

**ప్రతివాది చిరునామా:**

చాపా కృష్ణ మోహన్ S/o రంగారావు
హిందూ, వయసు 38 సం..లు, వ్యాపారం,
నివాసం: కంచికచర్ల టౌన్ మరియు మండలం, NTR జిల్లా.

పై నెంబరు దావా వాది, ప్రతివాది మీద స్పెసిఫిక్ పర్ఫార్మెన్స్ కొరకు దావాను పైన తెలుపబడిన కోర్టులో దాఖలు చేసినారు. సదరు దావాలో వాది, ప్రతివాదికి దావా సమన్ల నిమిత్తము ఎన్నిమార్లు బేటాలు కట్టినను, సదరు దావా సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ప్రత్యామ్నాయ అమలు నిమిత్తము వాది శ్రీ కోర్టు వారి నుండి పత్రిక ప్రకటన కొరకు ఆర్డర్ పొంది ఉన్నారు. ది.19-01-2026వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై తెలుపబడిన కోర్టులో ప్రతివాదివైన మీరు కాని, మీ తరపున న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలనియు, లేని యెడల శ్రీ కోర్టు వారి మీకు పరోక్షముగా తీర్మానించదరని యిందుమూలంగా తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**
**వాయిదా తేది : 19-01-2025**
**సమయం ఉదయం: 10,30ని॥లకు**
**కోర్టు : నందిగామ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు**

**ఇట్లు :**
**P.L. Narasimha Rao** (AP/486/1993)
**D. Arun Kumar** (AP/3578/2022)
ADVOCATES
NANDIGAMA-521 185, NTR DIST, 9989465050

నందిగామ
తేది: 08/01/2026


## పాడిపంటల అభివృద్ధే దేశాభివృద్ధి

- ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారధి
- సంక్రాంతి మెగా బహుమతులు,ప్రధమ , ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసిన మంత్రి



**నూజివీడు/ఏలూరు,జనవరి 10 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో నియోజకవర్గ స్థాయిలో జరిగే సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. తొలుత రిబ్బన్ కట్ చేసి వివిధ పోటీల్లో ఏర్పాటు చేసిన పశువులు గేదె దూడల, దున్నలను తిలకించి,టాస్ వేసి కబాడీ పోటీలు ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దేశ ప్రగతి లో పాడి పంటలు ప్రముఖ పాత్ర అన్నారు. దేశ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి లో పాడి పరిశ్రమది ప్రముఖ స్తానం ఉందన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే రైతుల పండుగ అన్నారు. రైతు అరుగాళ్ళు కష్టపడి పండించిన పంట ఇంటికి వచ్చిన రోజు కుటుంభం మొత్తం భార్య పిల్లలతో సంతోషంగా చేసుకొనే ఏకైక పండుగ సంక్రాంతి అని అభివర్ణించారు. ఉద్యోగ ఉపాధి నిమిత్తం పిల్లలు సుదీర ప్రాంతాల్లో దేశ విదేశాల్లో ఉండే వారంతా తమ సొంత గ్రామాలకు వచ్చి కుటుంబంతో సంతోషంగా గడుపుకునే ఏకైక తెలుగు పండుగ సంక్రాంతి అన్నారు.రైతుల ప్రగతికి ఆర్థికాభివృద్ధి కి కృష్ణ మిల్క్ డైరీ వారు సుమారు. రూ. 2లక్షల రుణాలు అందిస్తున్నారని రైతుల అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గతంలో పేడ,పెంట కృత్రిమ ఎరువుగా వేసేవారని తద్వారా పంట తక్కువ వచ్చిన రోగాలు బారీన పడే వారము కాదన్నారు. ప్రస్తుత కాలంలో ఎరువుల వాడకం అధికంగా ఉన్నందున ప్రజలకు రోగాలు కూడా అధికమయ్యాయన్నారు.ఎరువుల వాడకం సాధ్యమైన మేరకు తగ్గించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పశువుల సెల్టర్లు ఏర్పాటు చేసి పశువుల పెంపకంను ప్రోత్సహిస్తుందని రైతులు అంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రైతులకు పశుపెంపకం,పాడి పంటలకు అనేక పథకాల ద్వారా ఆర్థిక రుణాలు అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నియోజకవర్గ ములోని ప్రజలంతా సంక్రాంతి సంబరాలు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుకోవాలని అన్నారు. అనంతరం వివిధ గేదలు,దూడల, పాల పోటీలో విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. సంక్రాంతి పోటీలకు ప్రోత్సాహ బహుమతిగా మంత్రివర్యులు రూ.10 వేలు, ఏలూరు పార్లమెంటు సభ్యులు పి, మహేష్ కుమార్ రూ.10వేలు చొప్పున కమీటీ సభ్యులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పశు సంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. పోటీలు జనవరి సంక్రాంతికి 9,10,11.వ తేదీలలో కనీ వినీ ఎరుగని బ్రహ్మాండమైన సంక్రాంతి సంబరాలు మీర్జాపురం గ్రామంలో ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి,పోటీలో పాల్గొన్న విజేతలకు మెగా నగదు బహుమతులు ప్రకటించారన్నారు ఈ పోటీలు నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో 9,10,11వ తేదీల్లో ఉదయం:9 గంటల నుండి (వారధి) సంక్రాంతి సంబరాలు జరుగును. పోటీల్లో కబాడీ, ముగ్గులు, పాలు,పశువుల అందాల పోటీలు,తదితర విభాగాలు నిర్వహిస్తారన్నారు. పోటీల్లో పాల్గొన్న విజేతలకు చివరి రోజున నగదు బహుమతులు మంత్రివర్యులు అందజేస్తారు. కబాడీ పోటీ విజేతలకు ప్రధమ బహుమతి రూ.30వేలు ద్వితీయ బహుమతి రూ.20వేలు తృతీయ బహుమతి రూ.10వేలు ముగ్గులు, పాలు, పాడి పశువుల అందాల పోటీ విజేతలకు ప్రధమ బహుమతి, రూ.25వేలు ద్వితీయ బహుమతి రూ.15వేలు తృతీయ బహుమతి రూ.10 వేలు అందజేస్తారన్నారు. మూడు రోజుల పాటు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తారు. 10 దేదీన పాడి పశువుల, పాల పోటీలు, ఆవు దూడ అందాల పోటీలు. 11 వ, తేదీన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు.మరియు పోటీల్లో పాల్గొన్న అందరికీ బహుమతి ప్రదానం చేయబడును. మరియు మూడురోజుల గంగిరెడ్డి విన్యాసాలు, గొబ్బెమ్మలు,ఆటల పోటీలు రక రకాల విన్యాసాలు జరుగును.ఈ పోటీల్లో పాల్గొన వలసిన వారు నమోదు చేసుకోవాలని వారిది కమిటీ కోరుచున్నాను. కావున నూజివీడు నియోజకవర్గంలో ఆసక్తి గల వారందరూ కూడా కబడ్డీ పోటీలు మరియు పాల పోటీలు ,ఆవు దూడ అందాల పోటీలు,మరియు ముగ్గుల పోటీల్లో తమ తమ అభిరుచిని బట్టి ఆశక్తి కలవారు కమిటీ వారిని కలిసి వారి వారి వివరాలను నమోదు చేసుకుని సంబరాల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ప్రైజులను మరియు ప్రైస్ మనీ లను అందుకోవాలని కోరుచున్నారు.

## కలెక్టర్ మామిడి కాయలు అందజేత



**విస్సన్నపేట,జనవరి 10 (వార్తాప్రభ) :** విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని శివ నాథ్ కు మ్యాంగో మండి వ్యాపారస్తుడు రాయల కిట్టు తోతాపురి( కలెక్టర్) మామిడికాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు పాల్గొన్నారు.

## పేదలకు సంక్రాంతి కానుకలు అందించిన వైసీపీ నాయకులు



**విసన్నపేట,జనవరి 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాలనీలో వైసీపీ నాయకులు పేదలకు సంక్రాంతి పండుగ సంబరాల కార్యక్రమాలు సందర్భంగా బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ యువ నాయకులు సానం సతీష్, అడ్డగట్ల శ్రీను, పెండెం విక్రమ్, నాగుల రవి తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ ను సన్మానించిన ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు



**విస్సన్నపేట,జనవరి 10 (వార్తాప్రభ) :** కిడ్నీ బాధితులకు ఏ కొండూరు మండలంలో పౌష్టికాహారం అందించే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ను ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు పట్టు శాలువా,మినీ ప్లాంట్ ను అందించి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాధ్ (చిన్ని), ఆర్డీవో మాధురి, తదితరులు పాల్గొన్నారు.

## చింతా సీతయ్య జూనియర్ కళాశాల లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 10 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కానుమోలు చింతా సీతయ్య జూనియర్ కళాశాల లో సంక్రాంతి సంబరాలు కళాశాల ప్రిన్సిపల్ కృపావతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగినాయి. కృపావతి మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి అని, సంక్రాంతి వచ్చిందంటే చిన్న పెద్ద అందరూ సంతోషంగా ఇంటికాడ గడుపుతారని, సాంప్రదాయబద్ధంగా అందరు జరుపుకుంటారని అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు ముగ్గుల పోటీలు, కబడ్డీ, మరియు వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగినది. ప్రిన్సిపాల్ కృపావతి మాట్లాడుతూ క్రీడారంగం మరియు ముగ్గుల పోటీలు ప్రతిభ కనబరచిన వారందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు. ముగ్గులు పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులను కళాశాల లెక్సరర్ చంద్రశేఖర్ స్పాన్సర్ చేశారు. కళా శాల లో జరిగిన ఆటల పోటీలు మరియు ముగ్గుల పోటిల ల్లో గెలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ను కాలేజీ ప్రిన్సిపాల్ కృపావతి, కెమిస్ట్రీ లెక్చరర్ రంగమ్మ, ఫిజిక్స్ లెక్చరర్ ఝాన్సీ, బోటనీ లెక్చర ర్ కామేశ్వరి, కామర్స్ లెక్చరర్ చంద్రశేఖర్, జూవలజీ లెక్చర ర్ సునీల్ చేతుల మీద బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ స్టాఫ్ మరియు విద్యార్థులు విద్యార్థులు పేరెంట్స్ పాల్గొన్నారు.

## శ్లోకాల పోటీలో ద్వితీయ స్థానం పొందిన గోపు లియాన్షిక



**మచిలీపట్నం,జనవరి 10 (వార్తాప్రభ) :** శ్రీ వెంకటేశ్వర భక్త సంఘం ఆధ్వర్యంలో మచిలీపట్నం బచ్చుపేట వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం జరిగిన శ్లోకల పోటిలో ద్వితీయ స్థానం పొందిన గోపు లియాన్షిక కు యోగ్యత పత్రం అందించి అభినంధించిన మచిలీపట్నం డిపో రోడ్డు రవాణా సంస్థ మేనేజర్ పెద్దిరాజులు. లియాన్షిక మచిలీపట్నం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మనవరాలు. లియాన్షిక పట్టణంలోని సంస్కృతి పాఠశాలలో ఎల్కేజీ చదువుతోంది.

# యల్.బి.ఆర్.సి.ఈ లో నేషనల్ యూత్ ఫెస్టివల్ డే

● అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు ● ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేత









**మైలవరం,జనవరి 10 (వార్తాప్రభ) :** వివేకానంద యంతి సందర్భంగా స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్, కృతి క్లబ్,ఐసిసి సహేలి గర్ల్స్ క్లబ్ మరియు ఎన్.సి.సి. ఆధ్వర్యంలో శనివారం నేషనల్ యూత్ ఫెస్టివల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కళాశాల హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పల్లెలలో ఎక్కువ అనందాన్ని కలిగిస్తుందని, కష్టపడి పండించిన పంట ఇళ్లకి చేరే సమయం అన్నారు.ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగవల్లులు దర్శనమిస్తాయని, చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ళ వరకు ముగ్గుల్లో గొబ్బెమ్మలను పెట్టి పూలతో అలంకరించి పాటలు పాడతారని తెలిపారు.ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ విద్యార్థునులు సృజనాత్మక నైపుణ్యాలు



ప్రదర్శించటం చాలా అవసరమని, రంగోలి అనేది అదృష్టాన్ని స్వాగతించే సాంప్రదాయ రూపమని పేర్కొన్నారు.

**అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు:** కళాశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.భోగి మంటలు,రంగోలి, కైట్ ఫెస్టివల్, కోలాటం, హరిదాసులు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.మినిస్టర్ అఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వారి ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్, ఆరోగ్య శుభ్రతా, పోషణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చివరిగా హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి , లకి రెడ్డి అన్నపూర్ణ వారి పోటీలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు అలాగే అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బందికి నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్, డీన్స్, వివిధ విభాగాధిపతులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి. శివ హరి ప్రసాద్, యస్. ఉమా మహేశ్వర రెడ్డి, కృతి క్లబ్ కో ఆర్డినేట ర్ బి.కళ్యాణ్ కుమార్, ఐ సి సి సహేలి గర్ల్స్ క్లబ్ ప్రిసైడింగ్ ఆఫీసర్ డా.ఒ.రమాదేవి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్, కోఆర్డినేటర్లు, ఎన్.సి.సి కోఆర్డి నేటర్ ఆర్.పవిత్ర అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి, విద్య-వైద్యం ప్రజలకు చేరువే కూటమి ప్రభుత్వ లక్ష్యం: యార్లగడ్డ వెంకట్రావు



**హనుమాన్ జంక్షన్,జనవరి 10 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు విద్య, వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండలం రెమల్లె గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.36 లక్షల వ్యయంతో నిర్మించనున్న విలేజ్ క్లినిక్కు శంకుస్థాపన చేశారు...అనంతరం రూ.44 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కోట్ల రూపాయల వ్యయంతో గుంటలు లేని రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రజలకు చేరువగా మెరుగైన వైద్య సేవలు అందించేలా ఆరోగ్య మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మల్లవల్లి పారిశ్రామిక వాడ అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం రెమల్లె గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. గత ప్రభుత్వ రీ-సర్వే కారణంగా ఏర్పడిన భూ సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అన్నదాత సుఖీభవ పథకం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన 299 సమస్యలను ఇప్పటికీ ఎందుకు ఓపెన్ చేయలేదని, రీ-ఓపెన్ శాతం 16 శాతంగా ఎందుకు ఉందని అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బండ్రెడ్డి మురళీకృష్ణ, ఎంపిడీవో కె. జోగేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, టీడీపీ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, మూల్పూరి సాయి కళ్యాణి, వేములపల్లి శ్రీనివాసరావు, పుట్టా సురేష్, కొల్లూరి చంద్రకాంత్, కలపాల కుమార్, మొవ్వ వెంకటేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, కలపాల సూర్యనారాయణ, వడ్లమూడి మూర్తి, యనమదల సుధాకర్, ఈడే నారాయణ, మవ్వ వేణుగోపాల్, అక్కినేని ధర్మరాజు, కాజా సురేష్, చేబత్తిన సుజాత, కొమ్మారెడ్డి రాజేష్, లంకా అజయ్ కుమార్, కర్రా ప్రసాద్ పాల్, కాటూరి విజయభాస్కర్, గరికపాటి వెంకటేశ్వరరావు, నిమ్మకూరి మధు, అక్కినేని గోకుల్, కొనకళ్ళ దుర్గారావు, బణావతుల ఆదియ్య తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడు రోజుల మన మకర సంక్రాంతి

-కె.వి.ఆర్ విద్యాసంస్థల అధినేత కే వెంకటేశ్వరరావు (కె.వి.ఆర్ )


**విసన్నపేట,జనవరి 10 (వార్తాప్రభ) :** భోగి మకర సంక్రాంతి కనుమ పండుగల సమ్మేళనం తెలుగు వారి అతిపెద్ద పండుగ సంక్రాంతి అని కె.వి.ఆర్ ఒకేషనల్ అండ్ జూనియర్ కాలేజ్ అధినేత కే వెంకటేశ్వరరావు అన్నారు. పంటల పండుగగా సూర్యుడికి అంకితం చేయబడిన పండుగ ఉత్తరాయణ పుణ్యకాల ప్రారంభ సమయంగా సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత సంతరించుకుందని చెప్పారు. అందరి ఇంట భోగిమంటలు పిండి వంటలు వాకిళ్లలో ముగ్గులు గొబ్బెమ్మలు వాటిపైన రకరకాల పువ్వులు కూరగాయలు హరిదాసులు గంగిరెద్దుల ఆటలు ఎడ్లు పొట్టేళ్ల పందాలు రకరకాల ఆటలతో అన్ని ప్రాంతాలు అంగరంగ వైభవంగా కళకళలాడుతాయని ఆయన అన్నారు. చిన్నారులకు భోగిపళ్ళు పోసే సమయంలో బొట్టు పెట్టి హారతి ఇవ్వాలని తరువాత భోగిపండ్లను మూడుసార్లు దిష్టి తీసి వేయాలని ఇది పిల్లలకు ముందుగా తమ మాతృమూర్తి మాత్రమే చేయాలని ఆ తర్వాత ఎంతమంది భోగి పళ్ళు పోసిన తప్పులేదన్నారు. భోగి రోజు తెల్లవారుజామునే భోగి మంటలు వేసి పాత వస్తువులను వదిలి కొత్తదనానికి స్వాగతం పలుకుతారని మకర సంక్రాంతి పర్వదినాన



రెండవ రోజు సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తాడని ఆ రోజున పొంగలి పిండి వంటలు చేసి పూజలు చేస్తారని ఇది దేవతలకు సంబంధించిన రోజు అని మూడవరోజు కనుమ దినమున పశువుల పండుగగా జరుపుకుంటారని పొలం పనులలో సహాయపడే పశు వులను పూజిస్తారని కెవిఆర్ తెలియజేశారు. సంక్రాంతి శోభను ఇనుమడింపజేస్తూ ముగ్గులు వేసిన వారిని ఆయన అభినందించారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామీణ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

● గ్రామాల అభివృద్ధికి రహదారులే బలమైన పునాది ● రూ.83. 15 లక్షలతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల.



**కాజులూరు,జనవరి 10 (వార్తాప్రభ) :** ప్రజల మౌలిక అవసరాలే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని, పల్లెలు బాగుంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కాకినాడ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండల పరిధిలో రూ.83 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణ పనులకు శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె రాంబాబు, ఎ ఎం సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, కూటమి నాయకుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మంచి రహదారులే బలమైన పునాది అని అన్నారు. రోడ్లు మెరుగుపడితే వ్యవసాయం, విద్య, వైద్యం, వ్యాపారం వంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. మండలంలోని మంజూరు గ్రామం నుంచి మొగలి పాలెం చెరువుల వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 50 లక్షలు, కాజులూరు లోని 9 సీసీ రోడ్డు పనులకు సంబంధించి రూ. 33. 15 లక్షలు మొత్తంగా రూ. 83.15 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. మంత్రి సుభాష్ కృషి,ఆదేశాల మేరకు తామంతా పనిచేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణి, సత్యానారాయణవ-ూర్తి, ఏఈ సిహెచ్ భవాని శంకర్, ఏఎంసి వైస్ చైర్మన్ దడాల నాగార్జున, అన్యం శ్రీరామ్, యాళ్ల కృష్ణారావు, జడ్పిటిసి వనం సుబ్బారావు, సర్పంచ్ గుంటూరు అప్పారావు, ఎంపీటీసీ మణికంఠ, గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందరాజులు, డి సీలు కృష్ణ చైతన్య, తాడి మాచారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గండి ధనరాజ్, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యు టీ ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం



**కృత్తివెన్ను ,జనవరి 10 (వార్తాప్రభ) :** గుంటూరు లో జరిగిన 51 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లో కృతివెన్ను మండలం నుండి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొప్పినీడి సూర్య ప్రకాష్,మండల అధ్యక్ష ,కార్య దర్శులు సానా రామకృష్ణ, ఉండి పురుషోత్తం మరియు అడవిదొడ్ల ప్రసాదు, పట్టాభి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.కౌన్సిల్ సమావేశం అనంతరం జరిగిన భారీ ర్యాలీ లో వీరంతా పాల్గొన్నారు. సమావేశంలో నాయకులు పి ఆర్ సి కమిషన్ వెంటనే వేయాలని,పెండింగ్ డి ఎ లను విడుదల చేయాలని,ప్రపంచ బ్యాంకు నిర్దేశిత ఎ స్ ఎ ఎల్ టీ విధానాన్నీ రద్దు చేయాలని,అసంబద్ధంగా ఉన్న మూల్యాంకన విధానాన్ని మార్చాలని ,బోధనేతర పనులను రద్దు చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్రం లోని అన్ని జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వికాస్ విద్యార్థుల సంక్రాంతి సంబరాలు



**విస్సన్నపేట,జనవరి 10 (వార్తాప్రభ) :** స్థానిక వికాస్ విద్యాసంస్థలలో విద్యార్థిని విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సాంప్రదాయ అలంకరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భోగి మంటలు వేసి పాటలు పాడారు. వికాస్ విద్యా సంస్థల అధినేతలు నరెడ్ల నర్సిరెడ్డి వేమన నర్సిరెడ్డి లు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విశ్వభారతిలో ముగ్గుల పోటీలు








**పెడన,జనవరి 10 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ సందర్భంగా స్థాని క విశ్వభారతి హై స్కూల్ నందు శనివారం ముగ్గుల పోటీలు 6 నుండి 9 వ తరగతి బాలికలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ప్రథమ బహుమతి సిహెచ్ దేవయాని 6వ తరగతి,ద్వితీయ బహుమతి నరాల మానస 8 వ తరగతి తృతీయ బహుమతి యు.భాగ్యవతి 5వ తరగతి లు సాధించారు.మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను అందరికీ తెలియ చేయాలని ఇటు వంటి కార్యక్రమములు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనుముకొండ గౌరీ ప్రసాద్ తెలిపారు.

## రీసర్వేకు ఆక్వా రైతులు సహకరించాలి

-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన రీసర్వేకు ఆక్వా రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నందివాడ మండలం అనమనపూడి గ్రామ రెవెన్యూ అధికారి కార్యాలయం వద్ద ఆర్డీవో జి బాలసుబ్రమణ్యంతో కలిసి ఆక్వా భూముల రీసర్వే సమస్యలపై అనమనపూడి, దండిగనపూడి, గండేపూడి గ్రామాల రైతులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నందివాడ మండల పరిధిలో ఆక్వా సాగు అధికమని, వ్యక్తిగతంగా కాకుండా ఒకే చెరువు కింద అనేక మంది రైతులకు చెందిన భూములు సాగులో ఉన్నాయన్నారు. వాటికి రీసర్వే చేసే క్రమంలో పలు సమస్యలు తలెత్తుతున్నాయని, వాటి సరిహద్దులు, అదేవిధంగా సబ్ డివిజన్ చేసే క్రమంలో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఉమ్మడి భూముల విషయంలో సరిహద్దులు, అదేవిధంగా భూవిస్తీర్ణం సరిపోలిన వాటికి సబ్ డివిజన్ చేసి ఎల్ పీ ఎం (ల్యాండ్ పార్సెల్ మ్యాప్) సంఖ్య కేటాయింపు జరుగుతుందన్నారు. అలా కాకుండా ఉమ్మడి భూములకు జాయింట్ ఎల్ పి ఎం కేటాయిస్తే భవిష్యత్తులో ఆయా భూముల రైతులకు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ఈ విషయంలో సమస్యను పరిష్కరించడానికి రైతులు సహకరించాలని కోరారు. ఉమ్మడి భూముల విస్తీర్ణం హెచ్చుతగ్గుల విషయంలో రైతులు ఏకాభిప్రాయంతో ముందుకు వస్తే చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆ దిశగా రైతులు ఆలోచన చేయాలని కలెక్టర్ కోరారు. నందివాడ మండల తహసిల్దారు గురునాథ్ మూర్తి, గ్రామ సర్పంచి అడుసుమిల్లి సీతామహాలక్ష్మి, మండల, గ్రామ సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఫీల్డ్ ట్రిప్ వెళ్ళిన విద్యార్థులు!!

- రాష్ట్రపతి భవన్, ఉస్మానియా యూనివర్సిటీ సందర్శన
- అత్యంత ఉత్సాహంగా సాగిన విజ్ఞాన విహారయాత్ర
- తగిన మార్గనిర్దేశం చేసిన అధ్యాపకులు







**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 10 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు చేపట్టిన విజ్ఞాన విహారయాత్ర (ఫీల్డ్ ట్రిప్) శనివారం అత్యంత ఉత్సాహంగా సాగింది. విద్యాబోధనలో భాగంగా లోకజ్ఞానాన్ని, చారిత్రక కట్టడాల విశిష్టతను తెలుసుకునేందుకు కళాశాల యాజమాన్యం ఈ యాత్రను ఏర్పాటు చేసింది. గురువారం ఉదయం హైదరాబాద్ చేరుకున్న విద్యార్థులు మొదట బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. దేశ ప్రథమ పౌరులు దక్షిణాది పర్యటనకు వచ్చినప్పుడు విడిది చేసే ఈ చారిత్రక భవనాన్ని, అక్కడి సుందరమైన ఉద్యానవనాలను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. రాష్ట్రపతి నిలయ ప్రాముఖ్యతను, దాని నిర్మాణ శైలిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల బృందం చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఆర్ట్స్ కాలేజీ భవన నిర్మాణాన్ని చూసి విద్యార్థులు మంత్ర ముగ్ధులయ్యారు. ఉన్నత విద్యకు నిలయమైన ఓయూ ప్రాంగణాన్ని సందర్శించడం తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని విద్యార్థులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. క్లాస్ గదులకే పరిమితం కాకుండా, ఇలాంటి విజ్ఞాన యాత్రలు చేయడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చని విద్యార్థులు తెలిపారు. రోజంతా స్నేహితులతో కలిసి చారిత్రక ప్రాంతాలను సందర్శిస్తూ ఫోటోలు దిగుతూ విద్యార్థులు సందడి చేశారు. ఈ యాత్రలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు తగిన మార్గనిర్దేశం చేశారు.

# సాంకేతికతతో భాషా అనువాదం సులభం!!

- కమ్యూనికేషన్‌లో అనువాద సాధనాల పాత్ర కీలకం
- అధికారిక భాషా విభాగం కన్సల్టెంట్ కేవల్ కృష్ణన్
- పీపీటీ ద్వారా సమగ్ర వివరణ
- హిందీ భాషా వినియోగంపై ప్రత్యేక వర్క్‌షాప్
- రెండు సెషన్లుగా నిర్వహించబడిన అవగాహన కార్యక్రమం





**పెద్దపల్లి / రామగుండం జ్యోతిన గర్: జనవరి 10 (వార్తాప్రభ ప్రతినిధి)** సాంకేతికతతో భాషా అనువాదం సులభం అని అలాగే కమ్యూనికేషన్‌లో అనువాద సాధనాల పాత్ర కీలకం అని కేంద్ర హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారిక భాషా విభాగం కన్సల్టెంట్ కేవల్ కృష్ణన్ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎన్టీపీసీలో రాజభాష విభాగం ఆధ్వర్యంలో హిందీ భాషా వినియోగంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యాలయ పనులలో హిందీ ప్రాధాన్యతను పెంచడం, ఉద్యోగులకు భాషా వినియోగంలో ఉన్న సందేహాలను నివృత్తి చేయడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యం అని నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొన్న ప్రతినిధి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా హిందీ భాషను దైనందిన అధికారిక కార్యకలాపాల్లో ఎలా సులభంగా ఉపయోగించవచ్చో క్లుప్తంగా వివరించారు. ముఖ్యంగా ఫైలింగ్, నోటింగ్ అలాగే డ్రాఫ్టింగ్‌లో హిందీని వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను ఉద్యోగులకు, మీడియా ప్రతినిధులకు వివరించారు. ప్రస్తుత కాలంలో అందుబాటులో ఉన్న ఆధునిక 'లాంగ్వేజ్ ట్రాన్స్‌లేషన్ల (భాషా అనువాదం) సాధనాలను ఉపయోగించడం ద్వారా కమ్యూనికేషన్ మరింత సులభమవుతుందని ప్రతినిధి పేర్కొన్నారు. వివిధ సాఫ్ట్‌వేర్లు, డిజిటల్ టూల్స్ సహాయంతో ఇతర భాషల నుండి హిందీలోకి, హిందీ నుండి ఇతర భాషల్లోకి అనువాదం చేయడం ద్వారా కార్యాలయ సమాచార మార్పిడి వేగవంతం అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఈడి చందన్ కుమార్ సమంత, ఉన్నతాధికారులు బిజోయ్ కుమార్ సిక్దార్ , వివిధ విభాగాల సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. హిందీని కేవలం ఒక భాషగా కాకుండా, అనుసంధాన మాధ్యమంగా గుర్తించాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.

# కామారెడ్డి నూతన డీసీసీ కార్యాలయం ప్రారంభం

**కామారెడ్డి, జనవరి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన డీసీసీ కార్యాలయంను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మకాంత్ రావ్లు ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులుగా ఏలే మల్లిఖార్జున్ పదవి భాధ్యతలు స్వీకరించారు. జీ ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన నూతన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను అట్టహసంగా ప్రారంభించారు.

# "అనురాగ్ సంస్థ" ఒంటరి వృద్ధ నిరుపేద మహిళల కోసం సర్వీస్ క్యాంప్








**హైదరాబాద్, జనవరి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేడు కాప్రాలోని అనురాగ్ అనే సంస్థ పది మురికివాడ ప్రాంతాల నుండి వచ్చిన ఒంటరి వృద్ధ నిరుపేద మహిళల కోసం ఆత్మవిశ్వాసాన్ని పెంపోదించడానికి మరియు సంతోషంగా, స్వతంత్రంగా, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం అనే లక్ష్యంతో ఒక సేవా శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం ఉదయం 11:00 గంటలకు పరిచయాలతో ప్రారంభమైంది, తరువాత అందరి లో ఏకత్వాన్ని పెంపొందించడానికి చిన్న చిన్న ఇన్డోర్ ఆటలు , పొడుపు కథలు , మరియు అంత్యాక్షరి ఐయినటు వంటి కార్యక్రమములను ప్రసన్న , టీచర్ ఆధ్వర్యములో నిర్వహించారు . హేమ టీచర్ నేతృత్వంలో చిన్న విశ్రాంతి పద్ధతులు మరియు శ్వాస ను గురించి వివరిస్తూ మెడిటేషన్ కార్యక్రమమును నిర్వహించారు . ఈ సందర్భముగా బిందు, డైరెక్టర్, అందరితో కలిసి సామూహిక పాటలు మరియు భజనకార్యక్రమమును నిర్వహించారు , అందరు వృద్ధ మహిళలు చురుకుగాఈ కార్యక్రమములలో పాల్గొని సంతోషమును వ్యక్తపరిచారు. డాక్టర్ రామ్, సాధారణముగా ఈ వయస్సు నందు సంభవించే ఆరోగ్య , మానసిక , మరియు ఆర్థిక సమస్యలు మరియు వాటిని నివారించడానికి, అధిగమించడానికి మరియు నిర్వహిం చడానికి ఆచరణాత్మక మార్గాలపై ప్రసంగించారు. ప్రస్తుత సమాజములో మరియు నేటి పట్టణాలలో ఒంటరిగా జీవించడం వల్ల కలిగే సవాళ్లను, ముఖ్యంగా గ్రామ ఆధారిత సమాజ జీవితం నుండి తరలివచ్చిన వృద్ధుల కోసం వివరించారు. అందరు హెల్ప్లైన్లు/కాల్ సెంటర్లు మరియుఅందుబాటులో ఉన్న వృద్ధుల రాయితీ సౌకర్యాలును మరియు సేవలను సరిగ్గా ఉపగోయించుకో వలయునని తెలియచేసారు. పాల్గొన్న వృద్ధ మహిళలందరికీ చీర, టవల్ మరియు బ్లౌజ్ ఉన్నప్రత్యేక కిట్ ను అందచేశారు . మరియుఅందరికి పౌష్ఠిక విలువలతో కూడిన భోజనంకార్యక్రమమును ఏర్పాటుచేశారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిష్,డాక్టర్ లాల్ కృష్ణ, మరియు స్వచ్ఛంద సేవకులు మరియు సంరక్షకులు పాల్గొన్నారు. చివరగా ఈ కార్యక్రమమును విజయ వంతమును గావించినందులకు డాక్టర్ రామ్ అందరికి కృతజ్ఞతలను తెలిపారు .

# స్నేహానికి నిదర్శనం!!

- మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం
- 20వేల రూపాయలు అందజేయడం అభినందనీయం
- కష్టకాలంలో ఒకరికొకరు అండగా ఉండడమే నిజమైన స్నేహం
- కందుల సంధ్యారాణి పోచం

**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 10 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకోవాలనే సత్సంకల్పంతో మిత్రులంతా కలిసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆకస్మిక మరణం పొందిన అయిడపు శ్రీకాంత్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆయన మిత్రులు చొరవ తీసుకున్నారు. ఈ క్రమంలో, శ్రీకాంత్ మిత్రుల సహకారంతో జమ చేసిన ? 20,000 (ఇరవై వేల రూపాయల) కందుల సంధ్యా రాణి పోచం శ్రీకాంత్ కుటుంబానికి శనివారం అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న శ్రీకాంత్ కుటుంబాన్ని ఆదుకోవాలని స్నేహితులు తీసుకున్న చొరవ అందరినీ ఆలోచింపజేసింది అని, ఇలాంటి కష్టసమయాల్లో ఒకరికొకరు అండగా ఉండటమే నిజమైన స్నేహ అని సంధ్యా రాణి అన్నారు. స్వయంగా శ్రీకాంత్ కుటుంబ సభ్యులను కలిసి ఈ మొత్తాన్ని అందజేసి, వారికి ధైర్యం చెప్పారు. ఆపన్న హస్తం అందించిన మిత్ర బృందానికి సంధ్యా రాణి అలాగే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సేవా



కార్యక్రమంలో సురేష్, తిరుపతి, రమాకాంత్, గుండు సురేష్, సంతోష్, హరీష్, సంజీవ్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల మధ్య సంక్రాంతి సంబరం!!

- ఆకట్టుకున్న హరిదాసు వేషధారణ, భోగి పళ్లు
- సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మనాలి ఠాకూర్



**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 10 (వార్తాప్రభ ప్రతినిధి)**చిన్నారుల మధ్య సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా కొనసాగాయి. ఈ మేరకు శనివారం ముర్మూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మనాలి ఠాకూర్ వేడుకలను ఉద్దేశించి మాట్లాడారు. ముర్మూర్ ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రంలో వెల్లివిరిసిన సంప్రదాయంగా హరిదాసు వేషధారణలు, భోగి పళ్లు, భోగి మంటలు, ముగ్గుల పోటీలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. చిన్నారుల్లో సంస్కృతిని పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. సంప్రదాయ వేషధారణలో అలరించిన చిన్నారులకు ప్రేమతో బహుమతులు అందజేశారు మనాలి.

# చెరువుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## శాసనసభ్యులు గాంధీ పిలుపు

**శేరిలింగంపల్లి,జనవరి 10 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సీ.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారునని,వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది అని అన్నారు. చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు మరియు ప్రజలు



చెరువును సంరక్షంచడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షంచుకోవలని,చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీ ఎస్ ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య నాయకులు అక్తర్,దాత్రి నాథ్ గౌడ్,గంగాధర్, సుదేశ్,శ్రీనివాస్, జయసూర్య,మల్లికార్జున్,సురేష్ వెంకటేష్ గౌడ్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుదాస్ జన్మదినం సందర్భంగా ఘనంగా "సంగీత స్వరసంద్రం"

**కూకట్‌పల్లి, జనవరి 10(వార్తాప్రభ):**ప్రముఖ గాయకుడు, గానగంధర్వుడు కె.జె. ఏసుదాసు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించిన 'స్వరరాగ గంగా ప్రవాహమే' పాటల కార్యక్రమం శ్రోతలను అలరించింది. అను సిస్టర్స్ , శ్రీ సుమధుర ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా,ఈ కార్యక్రమానికి సంతోష్ వేలు, వెంకట కిషన్ రావు, బీజేపీ నాయకుడు కె. దుర్గాప్రసాద్, ఎల్లం నాయుడు, నాగేశ్వరరావు, నర్సింగ్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏసుదాసు తన అద్భుతమైన గాత్రంతో భారతీయ సినీ సంగీత ప్రపంచంలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఏసుదాసు గతంలో పలు సినిమాల్లో పాడిన చిరస్మరణీయ గీతాలను గాయనీగాయకులు ఆలపించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గాయకులు పి. అనురాధ, కె. శ్రీదేవి, వి. రేవతి, భీంరావు, కృష్ణ ప్రసాద్, శశికుమార్, మూర్తి వేదుల,మాన్సింగ్, కాశీ , శ్రీశైలం, సబిత,




ప్రేమ్ సాగర్, తదితరులు తమ గాత్రంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో ఏసుదాసు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## బిజెపి పిలుపు మేరకు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,జనవరి 10 (వార్తాప్రభ):**సోమనాథ్ ఆలయం పై1025 లో గజిని మహమ్మద్ దాడి చేసి ఈరోజు నాటికి 1000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అలాగే1951 లో పునర్నిర్మాణ జరిగి 75 పూర్తయిన సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్లోని ఐదు దేవాలయాలలో అభిషేకం హోమం నిర్వహించడం జరిగింది అదేవిధంగా అన్నప్రసాదం చేయడం కూడా జరిగింది మియాపూర్ విలేజి శివాలయంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ గారు మక్త మహబూబ్ పేట విలేజ్ గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో లక్ష్మ నగర్ ఓంకార్ నగర్ లో పారానంది నాగులు ఆధ్వర్యంలో న్యూ కాలనీ మియాపూర్ శివాలయంలో పత్తి బసవ శివ ఆధ్వర్యంలో అలాగే నడిగడ్డ తండ మియాపూర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మనోహర్,రవి గౌడ్,శ్రీను,రవీందర్ నాయక్,సిద్ధూ,శ్రీధర్,రాము,రవీందర్,వెంకట్ తదితరులు ఉన్నారు.

# రామగుండం రాజకీయాల్లో కీలక పరిణామం!!

- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్
- అభివృద్ధి, పథకాలు కండువా మార్పుకు కారకం
- కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 10 (వార్తాప్రభ ప్రతినిది)**రామగుండం రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకున్నది. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో తన క్యాంప్ కార్యాలయంలో శనివారం మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ.... పట్టణ అభివృద్ధి, ప్రభుత్వ సంక్షమ పథకాలు కండువా మార్పుకు కారకం అని తెలిపారు. ఎమ్మెల్యే నాయకత్వంలో ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

# గోదావరిఖనిలో మంత్రుల బహిరంగ సభ!!

- కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు
- భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి
- అధికారులకు ఏసీపీ ఎం. రమేష్ దిశానిర్దేశం






**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 10 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని గోదావరిఖనిలో ఆదివారం, జనవరి 11న నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు అని మంత్రుల (దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్) పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది అని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ తెలిపారు. శనివారం మార్కండేయ కాలనీలోని రాజ్యలక్ష్మ గార్డెన్స్‌లో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు. సభ విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏసీపీ పలు సూచనలు చేశారు. ప్రజలు లోపలికి రావడానికి, బయటకు వెళ్లడానికి స్పష్టమైన ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వి.ఐ.పి వాహనాలకు, ప్రజల వాహనాలకు వేర్వేరు పార్కింగ్ స్థలాలను కేటాయించారు. వేదిక వద్ద, పబ్లిక్ గ్యాలరీ, హెలిప్యాడ్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. సభకు హాజరయ్యే వారి కోసం ఏర్పాటు చేసిన భోజనశాలల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

# ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని కొనసాగించాలి

**వీబీజీ రాంజీ చట్టానికి వ్యతిరేకంగా ధర్నా చౌక్ లో కాంగ్రెస్ రిలే దీక్ష నేడు**

**కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్**



**ఇబ్రహీంపట్నం, జనవరి 10 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ ను రద్దుచేసి వీబీజీ రాంజీ చట్టాన్ని తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ విజయవాడ ధర్నా చౌక్ లో ఈ నెల 11న నిరాహార దీక్ష చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ తెలిపారు. కొండపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డితో ప్రారంభించి ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి కల్పించి వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఆదుకుందని చెప్పారు. మహాత్మా గాంధీ పేరును తప్పించడం కోసమే ప్రధాని మోదీ ప్రభుత్వం కొత్త పథకాన్ని సృష్టించిందని విమర్శించారు. ఈ దేశం కోసం పోరాటం చేసి స్వాతంత్రం తీసుకొచ్చిన జాతిపిత గాంధీపై ద్వేషం పెంచుకున్న ఎన్డీయే ప్రభుత్వానికి కూటమి నాయకులు సహకరిస్తున్నారని మండిపడ్డారు. ఉపాధి కూలీల హక్కులను దోచి కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పేందుకు మోడీ ప్రభుత్వం పయనిస్తుందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం పనితీరు (ట్రాక్ రికార్డ్) ఉపాధి హామీ పథకంపై వారి దురుద్దేశాలను స్పష్టంగా చూపుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్నే కొనసాగించాలనే డిమాండ్ తో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే రిలే నిరాహారదీక్షను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కల ప్రసాద్, ఎన్ఎస్ యూఐ నాయకుడు వేముల శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకుడు ఆర్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



**నందిగామ జనవరి 10 (వార్త ప్రభ):** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (తేదీ 01-01-2026 నుండి 31-01-2026 వరకు) నిర్వహించబడుతున్న సందర్భంగా ప్రజలందరూ రోడ్డు భద్రత నిబంధనలు కచ్చితంగా పాటించి ప్రమాదాలను నివారించాలి అని ఆర్టీఓ ఎం. పద్మావతి పిలుపునిచ్చారు. ఈ మాసోత్సవాల సందర్భంగా తేదీ శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గల ఆటో స్టాండ్ నందు ఆటో డ్రైవర్లకు ఆర్ టి ఓ పద్మావతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వారు క్రమశిక్షణతో వాహనాలు నడపాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, అలాగే ఓవర్ స్పీడ్‌గా వాహనాలు నడపకూడదని సూచించారు. అదేవిధంగా, డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలి అని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను ఫోర్స్‌లో ఉంచుకోవాలి అని తెలిపారు. తదుపరి మోటార్ వాహన తనిఖీ అధికారి ఎం. పూర్ణిమ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, డ్రైవర్లు తమతో పాటు తోటి ప్రయాణికుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోడి కత్తులు కలిగి ఉన్న వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు....




**కృత్తివెన్ను, జనవరి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు బందరు డిఎస్పి చప్పడి రాజా ఉత్తర్వులు ప్రకారం పెడన సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి అందిన సమాచారం మేరకు ఉప్పులూరు గ్రామంలో కోడి కత్తులు కలిగి ఉన్న వ్యక్తిని గుర్తించి అతనిని అదుపులోకి తీసుకొన్నారు పట్టుబడిన వ్యక్తి చెక్కా నాగరాజు తండ్రి సుబ్బారావు వయసు 30 సంవత్సరాలు కాగా అతని వద్ద నుండి మొత్తం 70 కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నట్టు ఈ ఘటనకు సంబంధించి ప్రివెన్షన్ ఆఫ్ క్రియాల్టీ టు అనిమల్ ఆక్ట్ క్రింద కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు. రాబోవు సంక్రాంతిని పురస్కరించుకొని అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిని పేకాట, కోడిపందాలు, గుండాట వంటి క్రీడల్లో పాల్గొనే వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఏ పైడి బాబు హెచ్చరించారు....

## "తిరుపతి బాలసాహితోత్సవం సభ" కు వక్తగా గద్వాల సోమన్నకు ఆహ్వానం



**నందవరం, జనవరి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలసాహిత్యవేత్త,బాలబంధు గద్వాల సోమన్న ఈ నెల 17న పిల్లల ప్రపంచం, సైన్స్ సెంటర్, తిరుపతి లో జరిగే "సాహితీ సంక్రాతి -బాలానందం -బాలసాహితోత్సవం" కు వక్తగా ఆహ్వానం. బాలకవిమిత్ర గద్వాల సోమన్న ఈ సభలో "బడిలో బాలసాహిత్యం"అనే అంశంపై మాట్లాడనున్నారు."బాలల నేస్తం" మాస పత్రిక తిరుపతి వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో సాహితీ పండితులతో పాటు గణితోపాధ్యాయుడు గద్వాల సోమన్న పాల్గొనడం గమనార్హం."మట్టి పరిమళం " వీరి 89వ పుస్తకాన్ని కూడా విచ్చేసే ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు.

## తీవ్ర విమర్శల లో ముగ్గుల పోటీ

**రద్దీ రోడ్లను బ్లాక్ చేసి మరీ ముగ్గుల పోటీలు**






**మచిలీపట్నం జనవరి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నాయుడు బట్టి సెంటర్లో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలను నగరవాసులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సంక్రాంతి పండుగ నాలుగు ఆనందించాలి కానీ నలుగురును ఇబ్బంది పెట్టకూడదు అని నగరవాసులు వాపోతున్నారు. ముగ్గుల పోటీ నిర్వహణ కోసం నాయుడు బట్టి సెంటర్ ఎస్బిఐ బ్యాంకు వద్ద నుండి నిర్మల పాఠశాల వరకు రోడ్డును పోలీస్ బారి గేట్లు పెట్టి మరి బ్లాక్ చేశారు. ఈ రోడ్డులో వాహనాలను అనుమతించడం లేదు. రోడ్డును అనుమతులు లేకుండా బ్లాక్ చేయడంపై తీవ్ర దుమారం రేగుతోంది.. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ముగ్గుల పోటీలను మైదానాలలో నిర్వహించకుండా రోడ్డుపై నిర్వహించటం పై నగరవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో నాయుడు బట్టి సెంటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే అంబులెన్సు దారి మళ్ళించుకోవాల్సిందే. సంక్రాంతి సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్న ఈ ముగ్గుల పోటీలు ప్రజలకు ఇబ్బంది లేకుండా మైదానాలలో నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ నందు ఘనంగా సంక్రాంతి సంబరాలు





**గన్నవరం, జనవరి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేది మన దేశంలో జరుపుకునే పండగలే అని నవభారత్ హై స్కూల్ కరస్పాండెంట్ షేకిమామ్ ఈరోజు నవభారత్ హై స్కూల్ నందు జరిగిన సంక్రాంతి సంబరాలు నందు పాల్గొంటు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల లో చదివే విద్యార్థిని విద్యార్థుల తల్లులకు పలు పోటీలను నిర్వహించారు. ముందుగా ఉదయం ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం మరో మూడు రకాల పోటీలను మహిళలకు నిర్వహించడం జరిగింది. అనంతరం పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ ద్వితీయ తృతీయ మరియు కన్సలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది.. విద్యార్థిని విద్యార్థులు సేకరించిన బొమ్మలతో బొమ్మల కొలువును చక్కగా అలంకరించారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ సాంప్రదాయక దుస్తులు ధరించి భోగిమంటల చుట్టూ ఆడి పాడారు. అనంతరం గాలిపటాలను ఎగరవేశారు.. హరిదాసు వేషధారణ విశేషంగా ఆకట్టుకుంది పాఠశాల ప్రధానోపాధ్యాయిని షేక్ జాకిర సుల్తానా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం రింగ్ లో పెరిగిన ట్రాఫిక్ రద్దీ

***సంక్రాంతిని కి తెలంగాణ నుంచి వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్య***





**ఇబ్రహీంపట్నం, జనవరి 10(వార్తా ప్రభ ప్రతినిధి):** తెలుగు ప్రజలకు అతి పెద్ద పండుగ సంక్రాంతి సందర్భంగా విజయవాడ వైపు తెలంగాణ నుంచి వస్తున్న కార్లతో నేషనల్ హైవే 65 లో భారీగా ట్రాఫిక్ పెరిగింది. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో భారీగా ట్రాఫిక్ రద్దీ పెరిగింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్ ను క్రమపద్ధకరించే పనిలో పడ్డారు. రింగ్ లో బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ మళ్లింపు చేపట్టారు. దీంతో ఒక దశలో రింగ్ సెంటర్ గందరగోళంగా మారింది. విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించి పోయింది. విజయవాడ నుంచి మైలవరం వైపు వెళ్లే వాహనాలకు పశ్చిమ ఇబ్రహీంపట్నం వద్ద యూ టర్న్ తీసుకునే విధంగా, మైలవరం నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు తుమ్మలపాలెంలో యు టర్న్ తీసుకునేలా ట్రాఫిక్ ను మళ్ళించారు. ఏ డి సి పి గుణ్ణం రామకృష్ణ, ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్ స్వయంగా ట్రాఫిక్ ను పర్యవేక్షంచారు.

**తెలంగాణ వాహనాలకు రాజమార్గం.. స్థానికుల నరకయాతన**

తెలంగాణ నుండి భారీగా వాహనాలు రాక స్థానికులకు నరకయాతనగా మారింది. ఫెర్రీ, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కొండపల్లి వాసులు చిన్న దూరానికి కూడా కిలోమీటర్ల మేర వెళ్లి యూటర్న్ తీసుకోవాలి రావడం అబశ్రీశ్రీతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసుల వైఖరి పై మండిపడ్డారు. రింగ్ సెంటర్లో నిత్యం వచ్చేవారు నిబంధనలపై అసహనం వ్యక్తం చేశారు. వాహన రాకపోకలతో దుమ్ము ధూళి, ట్రాఫిక్ రద్దీతో యాతనలు పడుతున్నారు.

## ఓవ్యక్తిపై మరో వ్యక్తి కత్తితో దాడి..తెగిపడిన చేతి వేళ్ళు



**మోపిదేవి; అవనిగడ్డ: జనవరి 10(వార్తాప్రభ ప్రతినిధి)** అనధికార మద్యం విక్రయ కేంద్రం వద్ద ఓ వ్యక్తి మరో వ్యక్తిపై కత్తితో దాడికి తెగబడిన సంఘటన మోపిదేవి మండలం కె.కొత్తపాలెంలో జరిగింది. ఈ దాడిలో అదే గ్రామానికి చెందిన మత్తి యోగి బాలవర్ధన్ అనే వ్యక్తికి రెండు చేతులకూ తీవ్ర గాయాలయి చేతి వేళ్ళు తెగిపడ్డాయి. స్థానికంగా కలకలం రేకెత్తించిన ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాదితుడు యోగి బాలవర్ధన్ గ్రామంలోని ఓ మద్య దుకాణం వద్ద కూర్చుని ఉండగా అదే గ్రామానికి చెందిన చందన ప్రసాద్ అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడన్నారు. తీవ్ర గాయాలపాలైన యోగి బాలవర్ధన్ ను వెంటనే ఆసుపత్రికి తరలించారని అక్కడ నుంచి మెరుగైన వైద్య సహాయం కోసం విజయవాడ తరలించినట్లు చెప్పారు. బాధితుడి బార్య మత్తి నాగ భవానీ ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.గౌతమ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విషాదం మిగిల్చిన టీ

**ఫైర్ యాక్సిడెంట్.**



**మచిలీపట్నం జనవరి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో ఓ వృద్ధురాలు తీవ్రంగా కాలిన గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆమెకు వైద్యం అందించిన సిబ్బంది తన శరీర భాగాలు 80% వరకు కాలిపోయాయని కుటుంబ సభ్యులకు తెలిపారు. సేకరించిన వివరాలు ప్రకారం చల్లపల్లి మండలం పురిటిగడ్డకు చెందిన విమల కుమారి (80) అనే వృద్ధురాలు శనివారం ఉదయం టీ పెట్టుకొని తాగడానికి గ్యాస్ వద్దకు వెళ్ళింది. గ్యాస్ స్టావు పై టీ పెట్టుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు చీరకి నిప్పు అంటుకొని తగులబడింది. ఆమె పెద్ద పెద్ద అరుపులు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారి అందరూ ఆ వృద్ధురాలు వద్దకు వచ్చి మంటలను ఆర్పారు. 80 శాతం శరీర భాగాలు పూర్తిగా కాలిపోయాయి గాయాలతో ఉన్న వృద్ధురాలను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆ వృద్ధురాలికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు సంతానం కలరు. ఇంటిలో ఎవ్వరు లేకపోవటంతో ఈ దుర్ఘటన జరిగిందని స్థానికులు తెలిపారు. వృద్ధురాలు పరిస్థితి విషమం గా ఉందని వైద్యులు తెలిపారు. ఆ వృద్ధురాలి వాంగ్మూలాన్ని మేజిస్ట్రేట్ రికార్డు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహిళలు తస్మాత్ జాగ్రత్త. ఇంటి వద్ద వంట చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి లేదంటే ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు.

## శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి భక్తుల రద్దీ...





**గుడ్లవల్లేరు: జనవరి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తుల రద్దీ అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో ఈ అన్న సమారాధన జరిగిందని నిర్వహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

## శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో సంక్రాంతి క్రాంతి





**కాకినాడ జనవరి 10 :(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో సంక్రాంతి క్రాంతితో ఉత్సవ్ 2ఖ26 పేరిట జరిగిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ ఎన్. శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్. శృతి రెడ్డి, ప్రిన్సిపాల్ టి. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి, కో-ఆర్డినేటర్ రజనీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ డా. దామెర విజయలక్ష్మి, ప్రత్యేక అతిథిగా ప్రముఖ ఆర్టిస్ట్ విక్రమ్ జిత్ పాణిగ్రహి, సంక్రాంతి పోటీలకు న్యాయనిర్ణేతగా మహాలక్ష్మి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి దామెర విజయలక్ష్మి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో పండుగలు కూడా అంతర్భాగమని అన్నారు. విక్రమ్ జిత్ పాణిగ్రహి మాట్లాడుతూ మన పండుగలు మరువలేనివి అని అన్నారు. ప్రిన్సిపాల్.టి.రమేష్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను భావిపౌరులకు తెలియజేయడానికి ఆదిత్య వేదిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్సవ్ 2ఖ26 పేరిట సంక్రాంతి సంబరాలు జరిపామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేయబడిన బొమ్మల కొలువు, గరగల నృత్యం, గంగిరెద్దుల ఆట, హరిదాసు, కొమ్మదాసరి, గొబ్బెమ్మలు, భోగిమంటలు, భోగిపళ్ళు పోయుట ప్రాంగణంలో సంక్రాంతికే సందడి తెచ్చాయి. విద్యార్థుల తల్లిదండ్రులందరూ సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం చివరిలో ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం జరిగింది. అనంతరం ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరి లక్ష్మరాజ్యం ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్లు ఎన్. శృతి రెడ్డి, ఎన్. సుగుణ రెడ్డి విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు మరియు ఉపాధ్యాయులకు, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నప్రసాద వితరణకు దాతల విరాళాలు





**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన మరియు దూరప్రాంత భక్తులకు నిర్వహించబడే అన్న సమారాధన కార్యక్రమమునకు పలువురు భక్తులు తమ వంతు విరాళాలు సమర్పించారు. శనివారం గుడివాడ పట్టణ వాస్తవ్యులు చల్లగుళ్ల విమలా దేవి మరియు వారి కుమారుడు వెంకట సుబ్రహ్మణ్య వరప్రసాద్ -పద్మజ రాణి దంపతులు శాశ్వత అన్నదాన పథకం నిమిత్తం 50,000/- అక్షరాలా యాభై వేల రూపాయలు నగదు ను ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్, సభ్యులు, అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు ల సమక్షమున అందజేసారు. అలాగే నందివాడ మండలం అనుమనపూడి గ్రామ వాస్తవ్యులు గుర్రాల సత్యనారాయణ -సీతమ్మ దంపతులు మరియు కుటుంబ సభ్యులు శాశ్వత అన్నదాన పథకం నిమిత్తం రు॥ 10,116/- లు నగదు సొమ్ము మరియు గన్నవరం వాస్తవ్యులు చిమట రాజగోపాల్ -రూపవతి దంపతులు మరియు కుటుంబ సభ్యులు శాశ్వత అన్నదాన పథకం నిమిత్తం రు॥ 10,000/- లు సొమ్ము నేరుగా దేవస్థానం బ్యాంకు అకౌంట్ నకు జమ చేసినట్లు కార్యనిర్వహణధికారి తెలియజేసియున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మరియు కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ శ్రీ స్వామి వారి దేవస్థానం నందు 1993 వ సంవత్సరం నుండి భక్తుల సహాయ సహకారములతో తలనీలాలు సమర్పించిన మరియు దూర ప్రాంత భక్తుల యొక్క సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమమును దాతల యొక్క అభీష్టం మేరకు ప్రారంభించడం జరిగియున్నది అని, అప్పటినుంచి ఇప్పటివరకు నిర్విరామంగా తలనీలాలు సమర్పించిన మరియు దూరప్రాంత భక్తులకు మొదటి ప్రాధాన్యతను ఇస్తూ శ్రీ స్వామి వారి అన్న ప్రసాదం చేకూరే విధముగా నిర్వహించబడుచున్నది అని అందులకు సహకరిస్తున్న ప్రతి ఒక్క భక్తునికి ధన్యవాదములు తెలియజేసినారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించి, విరాళదాతలకు శ్రీ స్వామి వారి శేష వస్త్రము మరియు ప్రసాదములు అందజేసారు.

**వైభవపేతముగా ధనుర్మాస మహొత్సవములు..:** ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు, కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాలరావు లు మాట్లాడుతూ శ్రీ స్వామివారి దేవస్థానం యందు వార్షిక ధనుర్మాస మహొత్సవములు భక్తులు సహాయ సహకారంతో అత్యంత వైభవపేతముగా నిర్వహించబడుచున్నాయని తెలిపారు. ఈ క్రమంలో రేపు అనగా 11.01.26 కూడార్తె కార్యక్రమం మరియు 13.01.26 శ్రీ గోదా శ్రీనివాసుల కళ్యాణ మహొత్సవం అత్యంత వైభవముగా నిర్వహించబడునని సదరు కార్యక్రమంలో గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించి పునీతులు కాగలరని కోరారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులు సాంప్రదాయ బద్దంగ సంక్రాంతి సంబరాలలో భాగంగా బోగీ మంటలు, పాల పొంగళ్ళు, ముగ్గుల పోటీలు తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సంక్రాంతి సంబరాలకు ముఖ్య అతిధిగా డా. గురు రాజు ప్రభుత్వ హొమియో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ డి. రమాదేవి విచ్చేసి సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించి, పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసినారు. కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు మాట్లాడుతూ ఇది రైతుల పండుగ అని రైతే రాజు అని ప్రతి ఒక్కరు రైతులను గౌరవించాలని ఆహారాన్ని వృధా చేయరాదని విద్యార్థులు బావి జీవితములో ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమము లో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆలియా బేగం వందన సమర్పణ చేసినారు.

## భారతదేశ మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు జయంతి..



**మచిలీపట్నం,జనవరి 10 (వార్తాప్రభ) :** హ్యూమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో....భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షైక్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.. 8 వ డివిజన్ అరునోదయ కాలనీ లోని మసీద్ వద్ద జయంతి వేడుకలు జరిగాయి. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని ముస్లిం మహిళలకు విద్య కోసం ఫాతిమా చేసిన పోరాటాలగూర్చి మహిళలకు వివరించారు. ఫాతిమాను ఆదర్శంగా తీస్కుని మహిళలు ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు నూర్జహాన్, సెక్రటరీ అజ్మతున్నిసా, సభ్యులు కృష్ణా విశ్వ విద్యాలయ ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ సల్మా, సయ్యద్ జావేద్, ఎం.సతీష్, నాజీయా, సయ్యద్ సల్మా తదితరులు పాల్గొన్నారు.

## మయూరి శ్యామ్ దాతృత్వంతో పేదలకు బియ్యము, నిత్యవసర వస్తువుల పంపిణీ




**గూడూరు,జనవరి 10 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగే హెల్ప్‌ఏజ్ కార్యక్రమం శనివారం శనివారం సాయంత్రం 4.30 గంటలకు ఏ.ఏ.ఆర్.రోటరీ భవనంలో జరిగింది. ఫల సరుకులు , బియ్యం మరియు సంక్రాంతి సందర్భంగా నూతన వస్త్రాలు మరియు పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ రోటేరియన్ యం.దయాకర్ రెడ్డి మరియు రోటేరియన్ మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో స్వీట్స్,సావరీస్ లబ్ధిదారులకు పంపిణీ చేయబడినవి. రోటరీ పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ దశరధరామిరెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్ లబ్ధిదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ బి.దశరధరామిరెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్ , రోటేరియన్ పి.వి. కృష్ణయ్య, రవికుమార్, బలరాం రెడ్డి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేద్దాం -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● జనవరి 19 నుండి 23 వరకు గుడివాడలో అండర్ - 14 బాలికల కబడ్డీ పోటీలు..

లోగో, ఆహ్వాన, ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో అండర్ - 14 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో ఈనెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరగనున్న 69వ జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలికల కబడ్డీ పోటీల లోగో, ఆహ్వాన పత్రికలు మరియు ప్రచార పోస్టర్లను స్టేడియం కమిటీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను అభివృద్ధి చేయడం కోసం అన్న ఎన్టీఆర్ గుడివాడలో స్టేడియం నిర్మించారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను గుడివాడలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిష్టాత్మకంగా జరిగే ఛాంపియన్ షిప్ పోటీలకు గుడివాడ వేదిక కావడం సంతోష్కరమన్నారు. గుడివాడ పరిసర ప్రాంతాల ప్రజలందరూ పోటీలు విజయవంతంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, ఆర్డీవో బాలసుబ్రమణ్యం, గుడివాడ మున్సిపల్ కమిషనర్ మనోహర్, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, గుడివాడ తాసిల్దార్ కిరణ్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, పంద్రాజు సాంబయ్య, ఎంఈఓలు, పీడీలు, అరుణ, టోర్నమెంట్ సెక్రటరీ గంగాధర్, కిరణ్, అనిల్, హరినారాయణ, లక్షణారావు, గుంటూరు ప్రసాద్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిపై అదే విషం.. విద్వేషం..

-కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు




**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** మూడు ముక్కలాటతో అమరావతిని గందరగోళం చేసినందుకు.. 11 సీట్లకే పరిమితం చేసినా జగన్‌కు జ్ఞానోదయం కాలేదు. రేయింబవళ్లు నిర్మాణ పనులతో కొత్త ఊపిరి పోసుకుంటున్న రాజధానిపై జగన్ కడుపులో దాచుకున్న విషాన్నంతా కక్కేశారు. రాజధానిని రివర్ బెడ్ లో కడుతున్నారంటూ ఉక్రోశం వెళ్లగక్కారు. రాజధాని అమరావతి విషయంలో వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణను కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తీవ్రస్థాయిలో ఖండించారు. శనివారం మీడియాతో నాగరాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి స్క్రిప్ట్ రాసి ఇస్తున్న వారికి.. ఉన్నది ఉన్నట్టు చదువుతున్న వారికి బుద్ధి లేదా అంటూ మండిపడ్డారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న పనులను చూసి ఓర్చు కోలేని వ్యక్తి రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారు అంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్ర మోడీ యొక్క సహాయ సహకారాలతో అమరావతి రాజధాని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. నదీ పరివాహక ప్రాంతంలో రాజధాని ఉండకూడదని చెప్పిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డినని విమర్శించారు. భారతదేశ నాగరికత సింధు నది పరివాహక ప్రాంతంలో నీ ఏర్పడింది అన్న సంగతి తెలియని వ్యక్తి ఉన్నారు అంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. తన రాజకీయ మనుగడ కోసం పార్టీ అస్తిత్వం కోసం జగన్మోహన్ రెడ్డి అవాస్తవాలు వాస్తవాలుగా చిత్రీకరించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రయత్నిస్తున్నారు. చరిత్రలో మహమ్మద్ బిన్ పిచ్చి తుగ్లక్ తాను ఎక్కడకు మారితే అక్కడకు రాజధాని మార్చుకునేవాడు ఆ రాజును ఆదర్శంగా తీసుకున్న ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అందుకే ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చొని పరిపాలన చేస్తే అదే రాజధాని ప్రజలకు చెబుతున్నాడు. ప్రజలు ఇలాంటి అవాస్తమైన విషయాలు నమ్మొద్దని నాగరాజు విజ్ఞప్తి చేశారు.

## మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో విశ్వభారతి హైస్కూల్ లో ప్రారంభమైన ఉచిత యోగా శిక్షణా తరగతులు




**పెదన,జనవరి 10 (వార్తాప్రభ) :** ప్రముఖ యోగ ట్రైనర్ కాగిత ఉష చే విశ్వభారతి హైస్కూల్ లో సంక్రాంతి సెలవులలో ఉచిత యోగా శిక్షణా తరగతులు శనివారం ఉదయం 7గంటలకు ప్రారంభించబడినవి. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ చైర్మన్ ఎ.వి.జి.ఎస్.ఆర్ ప్రసాద్ (గౌరీ) మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే యోగా శిక్షణా తరగతులు విద్యార్థులు అందరూ నేర్చుకుని తరువాత మంచిగా సాధన చేస్తూ నిత్యకృత్యంగా మార్చుకుని మంచి ఆరోగ్యాన్ని పొందాలన్నారు. అధ్యక్షులు పేరిశెట్టి నాగరవి మాట్లాడుతూ సంక్రాంతి సెలవులలో శని వారం నుండి ప్రతి రోజు ఉదయం గం 7.30 ని॥ల నుండి గం 8.30ని॥ వరకు ప్రముఖ యోగ ట్రైనర్ కాగిత ఉష చే నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ప్రధాన కార్యదర్శి కాగిత శంకర సాంబశివరావు మాట్లాడుతూ ఉచితయోగా శిక్షణాతరగతులను ప్రభుత్ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులుఅందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఉచితయోగాశిక్షణా తరగతులకు హాజరైన యోగా ట్రైనర్ కాగిత ఉష మాట్లాడుతూ....యోగా పురాతనకాల మునుండే ఉన్నది అని యోగ పుట్టినిల్లు భారత దేశం అని భారత దేశ సనాతన ఆచార వ్యవహారాలు ప్రతిబింబించే విద్య యోగా అన్నారు. యోగా శిక్షణ కావలనుకునేవారు విశ్వభారతిహైస్కూల్లో నేరుగాగానీ(లేదా) తెలుసుకోవచ్చు. సంస్థ విద్యా విభాగం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ అబ్దుల్ కుర్షిద్ బేగం మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు దూరం చేసి మానిసిక ప్రశాంతతను తీసుకుని వచ్చే యోగ అభ్యసించాలని విద్యార్థి దశలోనే యోగ కి పునాదిపడి ఆది జీవితాంతం కొనసాగితే మంచి ఫలితాలను ఆశించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమములో సంస్థ పెదన శాఖ చైర్మన్ ఎ వి జి ఎస్ ఆర్ ప్రసాద్ (గౌరీమాష్టారు) అధ్యక్షులు పేరిశెట్టి నాగరవి ప్రధాన కార్యదర్శి కాగిత శంకర సాంబశివరావు కోశాధికారి కొట్టు కోటేశ్వరరావు విద్యా విభాగం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ అబ్దుల్ కుర్షిద్ బేగం పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు..

-క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే రాము..




**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రజలందరూ సంక్రాంతి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా మున్సిపల్ ఉద్యోగులు మరియు సచివాలయ సిబ్బంది వివిధ క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరి రోజు పోటీల్లో పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. వివిధ క్రీడా పోటీల్లో స్వయంగా పాల్గొని ఉద్యోగులను ఉత్సాహపరిచారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ టీం సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రాము టీం సభ్యులు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా జరిగిన సాంప్రదాయ క్రీడా పోటీలు, ప్రత్యేక విభాగాల్లో జరిగిన పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే రాము బహుమతులను అందించారు. ముందుగా జరిగిన సంబరాల ముగింపు సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. గుడివాడ అభివృద్ధి కోసం ఇదే ఉత్సాహంతో అందరం కలిసి పనిచేస్తున్నామన్నారు. అధికారులు ఉద్యోగులు, తాము అందరం కలిసి పనిచేస్తే ఎంత అభివృద్ధి సాధించుకోవచ్చో గుడివాడలో ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. అందరిని సమన్వయం చేస్తూ అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్న కమిషనర్ మనోహర్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన రావు, కడియాల గణేష్, మున్సిపల్ అధికారులు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోపికా గీతం

**(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురాం - 25**



ఒరుత్తి మగనాయ్ ప్పిఱందు, ఓరిరవిల్
ఒరుత్తి మగనాయ్ ఒళిత్తు వళర,
తరిక్కిలానాగిత్తాన్ తీంగు నినైంద,
కరుత్తై ప్పిళైప్పిత్తు క్కంజన్ వయిట్రిల్,
నెరుప్పెన్న నిన్ల నెడుమాలే, ఉన్నై
అరుత్తిత్తు వందోం పఱై తరుదియాగిల్,
తిరుత్తక్క శెల్వముం శేవగముం యాంపాడి,
వరుత్తముం తీరందు మగిళందేలోరెంబావాయ్ ?

భావ వివరణ:

ఓ యాదవ ముఖండ!

ఒక తల్లికి (దేవకికి) పుత్రుడిగా జన్మించి, ఆ రాత్రే మరొక తల్లి (యశోద) చెంతకు చేరి, ఎవరికీ తెలియకుండా రహస్యంగా పెరిగిన వాడా!

నిన్ను చంపాలని, నీకు కీడు తలపెట్టాలని దురాలోచన చేసిన ఆ కంసుని కడుపులో భయం అనే 'నిప్పుగా' నిలిచిన ఓ భక్తవత్సలా! శ్రీమన్నారాయణా!

కంసుని వంటి శత్రువుల పాలిట అగ్నిలా మండిన నీవు, ఆశ్రయించిన మా పాలిట చల్లని మబ్బులా ఉంటావని నమ్మి నిన్ను అర్థించడానికి (యాచించడానికి) వచ్చాము. మాకు వ్రత పరికరములను (పఱైని) అనుగ్రహించినట్లయితే... నీ శ్రీమహాలక్ష్మీ సంబంధమైన ఐశ్వర్యాన్ని, నీ పరాక్రమాన్ని కీర్తిస్తూ గానం చేస్తాము. తద్వారా మా సమస్త దుఃఖాలు తొలగిపోయి, బ్రహ్మానందాన్ని పొందుతాము.

పరమార్థం (సందేశం):

ఈ పాశురం భగవంతుని 'రక్షకత్వాన్ని' మరియు శరణాగతి వల్ల కలిగే ఆనందాన్ని తెలియజేస్తుంది.

దుష్ట శిక్షణ - శిష్ట రక్షణ: భగవంతుడు ద్వేషించే వారికి (కంసుడిలాంటి వారికి) నిప్పులా భయంకరంగాను, ప్రేమించే భక్తులకు చల్లని ఆశ్రయంలాను ఏకకాలంలో గోచరిస్తాడు.

దుఃఖ నివారణ: భగవంతుని కల్యాణ గుణాలను, పరాక్రమాన్ని గానం చేయడం వల్ల సంసారంలో ఉండే కష్టాలు, దుఃఖాలు (వంతం) అన్నీ తొలగిపోతాయి.

నిరతిశయ ఆనందం: భగవంతుని కైంకర్యం (సేవ) చేయడం వల్లనే శాశ్వతమైన ఆనందం కలుగుతుంది.

భక్తుల విన్నపం: "ఓ గోప గోపికా మానసచోరా! మా ధనుర్మాస వ్రతఫలమును మాకు ప్రసాదించు. నీ సేవలో మా దుఃఖాలన్నీ మర్చిపోయి, మేము ఆనందంతో తరించేలా అనుగ్రహించు."

// ఆండాళ్ తిరువడిగలే శరణం//

**-రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## మైలవరం రెజొనెన్స్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

● కళాశాలలో సంతరించుకున్న పల్లె వాతావరణం ●ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులు ● విజేతలకు బహుమతులు అందజేత



**మైలవరం,జనవరి 10 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలోని రెజొనెన్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రెజొనెన్స్ డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు,రెజొనెన్స్ సీఈఓ కె.గౌతమ్ సంక్రాంతి సంబరాలను ప్రారంభించా రు. సీఈఓ కె.గౌతమ్ విద్యార్థులుకు సంక్రాంతి విశిష్టతను వివరిస్తూ భారతీయ జీవన విధానం లో రైతులకు ప్రత్యేక స్థానం ఉందని, రైతుల జీవనం ప్రకృతితో మమేకమైన ఉంటుందన్నారు. రైతులే దేశానికి వెన్నుముక్క అని, రైతుల పట్ల కృతజ్ఞత భావం కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఏ జి ఎం యమ్.గురు ప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తుందని, పల్లెల్లో పండగ వాతావరణం మనకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయని అన్నారు. ముగ్గులు మానసిక ఆనందం కలిగించడంలో, మేథో శక్తిని పెంచడం లో తోడ్పడతాయని వివరించారు. అనంతరం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, భోగి మంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సీఈఓ గౌతమ్,కళాశాల ప్రిన్సిపాల్ నంధిత, వైస్ ప్రిన్సిపాల్ దివ్య అధ్యాపక బృందం విద్యార్థులు కలిసి పాలు పొంగించి పొంగలి చేసి సరస్వతి దేవికి నైవేద్యం అందించారు. రైతులు చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్.కె. వారియర్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**గుడివాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** స్థానిక తట్టివర్రు రోడ్‌లో పేద ప్రజల మధ్యలో సంక్రాంతి సంబరాలు నిర్వహించిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్.. ! ఈ సందర్భంగా గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డా. మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ తెలుగువారు పెద్ద పండగ ఏదైనా ఉంది అంటే సంక్రాంతి పండుగ అని అలాంటి పండుగకు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు అందరూ కలిసి పిండి వంటలతో, కొత్త బట్టలతో ఎంతో సంతోషంగా ఉంటారని, అదేవిధంగా అందరూ బాగు ండాలి అందులో మనం ఉండాలి అని ఆలోచనతో మన పండగతో పాటు పేదవారి కూడా పండగ చేసుకోవాలని ఆలోచనతో ఇక్కడ ఉన్న పేద ప్రజలకు పిండి వంటలు అందజేసి పిల్లలకు గాలిపటలు అందజేయడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లంకా రాంబాబు, గాదె చరణ్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

# మతాల మధ్య చిచ్చు పెట్టే శక్తుల పట్ల అప్రమత్తత అవసరం

● శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడొద్దు ● డిప్యూటీ సీఎం పవన్




**కాకినాడ, జనవరి 10 (వార్తాప్రభ) :** శాంతి భద్రతల పరిరక్షణ వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉంటూ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని తెలిపారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. శనివారం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని పవన్ సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూం, ఆఫీసర్స్ జిమ్ తదితర విభాగాలను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూంలో డయల్ 100 పని తీరుపై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులు ఫోన్ చేసినప్పుడు సాంకేతికత సాయంతో వారి లొకేషన్ ఎలా గుర్తిస్తారు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఎలా చేరవేస్తారు వంటి తదితర అంశాలను పోలీస్ అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. స్నేహపూర్వక సేవలు అందిస్తూ పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# డ్రెయిన్లపై అక్రమ కట్టడాలు సహించబోము

● 36 డివిజన్‌లో ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ విస్తృత పర్యటన




**కాకినాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో డ్రెయిన్లు, కాలువలపై అక్రమంగా నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆదేశించారు. శనివారం నగరంలోని 36వ డివిజన్‌లో ఆయన విస్తృతంగా పర్యటించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని కాలువలపై అక్రమంగా నిర్మించిన కట్టడాలను గుర్తించిన ఇంచార్జ్ కమిషనర్, వాటిని తక్షణమే తొలగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ప్రజలను హెచ్చరించారు. కాలువల్లో చెత్త తొలగింపుకు అడ్డుగా ఆక్రమణలు చేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులను ప్రశ్నించిన ఆయన, డ్రెయిన్లు శుభ్రంగా ఉండాలంటే అక్రమ నిర్మాణాలు తొలగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అలాగే స్థానిక ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, "కాకినాడ నగరంలో కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు. నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలి" అని ప్రజలను కోరారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కనకారావు, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు,శానిటేషన్ ఇన్స్పెక్టర్ సత్తిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన

**పెడన,జనవరి 10 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన ఆధ్వర్యంలో రోగులకు పండ్లు రొట్టెలు వితరణ లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన ఆధ్వర్యంలో... శనివారం ఉదయం లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన హంగర్ రిలీఫ్ వీక్ కార్యక్రమములో భాగముగా రెండవరోజుసేవా కార్యక్రమముగా పెడనలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్లు పంపిణీచేయడం జరిగినది. లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన అధ్యక్షులు బెజవాడనాగరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ స్వచ్ఛంధ సేవా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ వి.వి పి ఎస్ ఆంజనేయులు పిలుపుమేరకు హంగర్ సర్వీస్ వీక్లోభాగంగా...రెండో రోజు సేవా కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన ట్రెజరర్ మామిడి వెంకట వర ప్రసాద్ సహకారంతో పెడన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేయడం జరిగినది. సేవచేయాలన్న ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరు లయన్స్ క్లబ్ లో చేరి సేవచేయవచ్చునని అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన ఆధ్వర్యంలో...హంగర్ రిలీఫ్ వీక్ కార్యక్రమంలో భాగముగా పెడనప్రాథమికఆరోగ్యకేంద్రంలో జరిగినకార్యక్రమములో ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ వెంకటరావు




కోశాధికారి మామిడి వెంకట వర ప్రసాద రావు,క్లబ్ సర్వీస్ చైర్మన్ రాయన రాజకుమార్ క్లబ్ మెంబర్ చైర్మన్ పైడేశ్వరరావు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సి. హెచ్. అప్పారావు లయన్స్ క్లబ్ సేవాదళ్ సభ్యులు జంపాన శ్రీను ఆకురాతి కృష్ణ మోహన్ కొల్లిపర రాము తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే పోటీల్లో నితీష్ నాగసాయికి ప్రథమ స్థానం

## -శారద విద్యాసంస్థల విద్యార్థికి ఘన విజయం




**విజయవాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** ఇండియా కరాటే నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో శారద విద్యాసంస్థలు సీనియర్ ఇంటర్ విద్యార్థి నితీష్ నాగసాయి ప్రథమ విజేతగా నిలిచి సంస్థకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు. మొగల్రాజపురంలో ఉన్న శారద విద్యాసంస్థల్లో సీనియర్ ఇంటర్ (ఎం.పి.సి) చదువుతున్న నితీష్ నాగసాయి, ఈ నెల 2 నుంచి 6 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లోని డైలీ కాలేజ్ స్టేడియంలో నిర్వహించిన నేషనల్ జూనియర్ అండర్--21 కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎదుర్కొని, నితీష్ నాగసాయి తన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, కఠిన శిక్షణతో విజయం సాధించాడని కళాశాల యాజమాన్యం వెల్లడించింది. ఈ ఘన విజయంపై శారద విద్యాసంస్థల ఛైర్మన్ డా. వై. రమేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి వై. శారదదేవి నితీష్ నాగసాయిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని, కరాటే వంటి క్రీడలు ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల అడ్వైజర్ ఈ.ఎస్.ఆర్.కె. ప్రసాద్, జి.ఎం. జి.వి. రావు మాట్లాడుతూ, ఆటల ద్వారా ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని తెలిపారు. భవిష్యత్తులో నితీష్ నాగసాయి తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం గర్వించగలిగే విధంగా క్రీడారంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు నితీష్ నాగసాయిని ఘనంగా అభినందించారు.



జనవరి 12, సోమవారం జరుగు సంక్రాంతి ముగ్గుల పోటీల పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు, మాజీ కార్పొరేటర్ డాక్టర్ కాకు మల్లికార్జున యాదవ్ మరియు నిర్వహణ కోఆర్డినేటర్ కె ఎస్ టి కుమార్ నీలి చరణ్ సాయి

**-విజయవాడ,జనవరి 10 (వార్తాప్రభ) :**

# ఎపెక్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**కాకినాడ,జనవరి 10 (వార్తాప్రభ) :** స్థానిక జగన్నాధపురం అపెక్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను డైరెక్టర్ ఎం.డి. బేగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సంక్రాంతి గొప్పతనాన్ని, భోగి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం భోగి మంటను వెలిగించారు. భోగిమంటల వెలుగు వలె విద్యార్థులు అందరూ భవిష్యత్తులో అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఆవరణలో రంగవల్లులు, బొమ్మల కొలువు తీర్చిదిద్దారు. విద్యార్థులు హరిదాసు వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధి రహిత తిరువూరు నియోజకవర్గం లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ - ఎంపీ కేశినేని శివనాథ్





**విస్సన్నపేట,జనవరి 10 (వార్తాప్రభ) :** కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిడ్నీ బాధితులకు పౌష్టికాహారం కిట్లు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివ నాథ్( చిన్ని ) పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిని శాశ్వతంగా నివారించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు.జనవరి మాసాంతం నాటికి కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకురానున్నామని, వ్యాధిగ్రస్తులను గుర్తించి నెఫ్రాలజిస్టు సేవల ద్వారా మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు పౌష్టికాహారపు కిట్లను పంపిణి చేస్తున్నామని అన్నారు.కిడ్నీ వ్యాధి రహిత తిరువూరు లక్ష్యంగా సమగ్ర కార్యచరణ తో జిల్లా అధికారులతో కలిసి ముందుసాగుతున్నట్లు చెప్పారు.కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరువూరు నియోజకవర్గంలోని కిడ్నీ బాధితులు, దయాలసిస్ పేషంట్లకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఏ కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్.. జిల్లా కలెక్టర్ లక్ష్మిషా, తిరువూరు ఆర్డీవో మాధురిలతో కలిసి ప్రారంభించారు.తిరువూరు నియోజకవర్గంలో దాదాపు 647 మంది కిడ్నీ బాధితులకు పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేశారు. నెల రోజులకు సరిపోయే విధంగా 60 మరమరాల ఉండలు, 30 నువ్వులు ఉండలు, అటుకులు, జొన్నపిండి వంటి ఇతర పౌష్టికాహారంతో కిట్స్ పంపిణీ చేశారు. మాసాంతానికి కృష్ణా జలాలకృష్ణా జలాల సరఫరాకు సంబంధించి కొండపల్లి రైల్వేగేటు వద్ద ఏర్పడిన లీకేజ్ సమస్య, ఇతర ప్రాంతాల్లో మరమ్మత్తుల పనులకు రూ. 350 కోట్లు అదనపు నిధులతో పనులు శరవేగంతో జరుగుతున్నాయని సంబంధిత పనులను పూర్తిచేసి ప్రతిఇంటికీ కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.తిరువూరు నియోజకవర్గ ప్రజల చిరకాల సమస్య అయిన గంపలగూడెం మండలం, కట్టలేరుపై వంతెన నిర్మాణం పనులను ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సంబంధించిన డీపీఆర్‌లు పూర్తయ్యాయన్నారు. సాగర జలాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గతంలో తమ ప్రభుత్వం చింతలపూడి పిట్ల వారి పాలెం ఎత్తిపోతల పథకాలను శ్రీకారంచుట్టడం జరిగిందని గత ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. సాగర జలాలను రైతన్నలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పేద కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా కేశినేని ఫౌండేషన్ పనిచేస్తోందని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 647 మంది కిడ్నీ బాధితులకు ప్రతి నెల 7వ తేదీలోపు ఆరు నెలల పాటు పౌష్టికాహారం అందజేస్తామని స్పష్టం చేశారు. మండలాల వారీగా కిడ్నీ బాధితుల కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు వెంటనే స్పందించే వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. కిడ్నీ బాధితులు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకుంటూ చెడు అలవాట్లకు దూరంగా వుండాలని సూచించారు. తిరువూరు నియోజకవర్గంలో ఆర్అండ్‌బీ నిధులతో సుమారు రూ.32 కోట్ల వ్యయంతో రోడ్డు పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. ఆర్అండ్‌బీ, జడ్పీ, పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్లను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. తిరువూరు నుంచి వెళ్లే నేషనల్ హైవేపై డివైడర్, సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు అనుమతులు లభించాయని, రామచంద్రపురం నేషనల్ హైవేలో తక్షణ రిపేర్లు చేపట్టి త్వరలో కొత్త రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విస్సన్నపేట-లక్ష్మీపురం నేషనల్ హైవేకు శాశ్వత రోడ్డు మంజూరైందని, పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు.తిరువూరు పట్టణానికి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.140 కోట్లతో ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఇబ్రహీంపట్నం నుంచి నీటి వనరులపై సమగ్ర అధ్యయనం కొనసాగుతోందని ఎంపీ వివరించారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో యానిమల్ హాస్టల్ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో తిరువూరులో కూడా ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నవోదయ పాఠశాల భవన నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని వెల్లడించారు.ప్రతినెలా సుమారు 650 మందికి ఈ కిట్స్ పంపిణీ చేయనున్నామన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలోనూ ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటుచేసి ప్రతినెలా ప్రభుత్వం ఎలా అయితే పింఛను పంపిణీ చేస్తుందో అదే విధంగా ప్రతి వ్యాధిగ్రస్తుని ఇంటికి వెళ్లి పౌష్టికాహార కిట్లను పంచి, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో భాగస్వామ్యం కల్పించనున్నామన్నారు. కిడ్నీ వ్యాధి రహిత తిరువూరు నియోజకవర్గమే మా లక్ష్యం ప్రజల ఆరోగ్యం మోలిక సదుపాయాల అభివృద్ధే మా ప్రాధాన్యం అని ఎంపీ స్పష్టం చేశారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గం లోని ఎ.కొండూరు పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నెఫ్రాలజిస్టు సేవలను మరింత విస్తృతం చేశామని మెరుగైన వైద్య సహాయంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యాధి లక్షణాలతో ఉన్నవారిని గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశామన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా గిరిజనుల్లో వారి ఆహారపు అలవాట్లలో మార్పులు, క్రమశిక్షణాయుత జీవనశైలిని అలవరుచుకోవాలని కోరారు. కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11 రకాలతో కూడిన పౌష్టికాహార కిట్లను ప్రతినెలా వ్యాధిగ్రస్తులకు అందించి తద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించేందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఎ.కొండూరు పరిసర ప్రాంతంలో ప్రస్తుతం 23 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని సీరం క్రియాటిన్ 2 శాతంతో 175 మంది, 1.5 శాతంతో 81 మంది చికిత్స పొందుతున్నారని, వ్యాధిగ్రస్తులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.ఆర్డీవో మాధురి మాట్లాడుతూ కేశినేని ఫౌండేషన్ ద్వారా పౌష్టికాహారం అందిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్ కు ధన్యవాదాలు తెలిపారు. కిడ్నీ సమస్య భారిన పడుతున్న పేషంట్స్ వంశపారంపర్యంగా రావటం లేదు అని వాళ్ల అలవాట్లు ప్రధాన కారణం అని వాటిని మానుకోవాలని సూచించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా 38 హ్యాబిటేషన్ గ్రామాలకు కృష్ణా వాటర్ సప్లై చేయటం జరుగుతుందన్నారు.అనంతరం జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ కలెక్టర్ లక్ష్మీశా సూచనలతో నెఫ్రాలజిస్ట్ లను సంప్రదించి కిడ్నీ బాధితులకు ఉపయోగపడే విధంగా ఈ పౌష్టికాహారం ప్లాన్ చేయటం జరిగిందన్నారు. కేశినేని ఫౌండేషన్ ద్వారా కిడ్నీ బాధితులకు పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.కొండూరు గ్రామ సర్పంచ్ వెంపాటి రజనీ,ఎ. కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భరోతు ప్లీకా నాయక్, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, ఎపీ స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, స్టేట్ హౌజ్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె. హుస్సేన్, జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త మనుబోలు శ్రీనివాసరావు, బిజెపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రామచంద్రరావు ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి ఎ.రమేష్ రెడ్డి,ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాణావత్తు భీమానాయక్, తిరువూరు పట్టణ అధ్యక్షుడు మల్లెలశ్రీనివాసరావు, విసన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు, ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు. తిరువూరు రూరల్ పార్టీ అధ్యక్షుడు దుబ్బాక వెంకటేశ్వరరావు, గ్రామ టిడిపి అధ్యక్షుడు వెంపటి స్వామి, ఎ.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రదాన కార్యదర్శి జి.రాంప్రసాద్ రెడ్డి, జనసేన ఎ.కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు ఎల్. విజయ్, టిడిపి ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి ఆకుల రాధకృష్ణ, టిడిపి నాయకులు బొద్దుకుళ్ల ప్రేమనాథ్, తాళ్లూరు రామారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ తిరుమల కుమార్, స్థానిక తహసీల్దార్ అరవింద్, ఎంపీడీవో డి.శ్రీనివాసరావు,మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ స్వాతి, డాక్టర్ దివ్య లతో పాటు తదితరలు పాల్గొన్నారు.

# తంగిరాల మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

● సంక్రాంతి శుభాకాంక్షలతో క్రీడాకారులకు ఉత్సాహం ● బహుమతుల ప్రకటన.

**నందిగామ,జనవరి 10 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ శుభాకాంక్షల నడుమ దివంగత మాజీ శాసనసభ్యులు తంగిరాల ప్రభాకరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మరియు విజయవాడ దుర్గ దేవాలయ డైరెక్టర్ తంబాలపల్లి రమాదేవి తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులకు మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతిగా రూ.50,116/- నగదు బహుమతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేయనున్నారు. రెండవ బహుమతిగా రూ.30,116/- ను మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ



బాబు ప్రదానం చేయనున్నారు. మూడవ బహుమతిగా రూ.20,116/- ను మండవ పిచ్చయ్య అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, వివిధ హోదాల కార్పొరేషన్ డైరెక్టర్లు,కూటమి నేతలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అక్రమ కేసులకు తెరపడింది

● తంగిరాల సౌమ్య పై పెట్టిన 23 కేసులు పూర్తిగా కొట్టివేత ● న్యాయవ్యవస్థ తీర్పుతో విజయగర్వం



**నందిగామ,జనవరి 10 (వార్తాప్రభ) :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మొండితోక సోదరులు రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పై మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై బనాయించిన మొత్తం 23 అక్రమ కేసులు పూర్తిగా కొట్టివేయబడ్డాయి. చివరిగా నందిగామ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా భోగి పండుగ రోజున జగన్ బొమ్మలను తగలబెట్టిన ఘటనలో ప్రజలకు ఇబ్బంది కలిగించారనే ఆరోపణలతో నమోదైన కేసుపై శుక్రవారం నందిగామ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ విచారణ జరిపారు. విచారణలో నేరం నిరూపణ కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. దీంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారిపై గత పాలనలో నమోదైన అన్ని కేసులు పూర్తిగా రద్దయ్యాయి. దళిత మహిళగా, ప్రజాప్రతినిధిగా తనపై పెట్టిన అక్రమ కేసులకు ఎక్కడా బెదురు లేకుండా న్యాయపోరాటం చేస్తూ,ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడిన నాయకురాలిగా తంగిరాల సౌమ్య నిలిచారని కూటమి నేతలు ప్రశంసించారు. గత వైసీపీ పాలనలో మొండితోక సోదరులు భయపెట్టాలనే ఉద్దేశంతో అన్యాయంగా కేసులు బనాయించినా, న్యాయవ్యవస్థ సత్యానికి అండగా నిలిచి న్యాయం చేసిందని కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ తీర్పుతో ప్రజాస్వామ్య విలువలు మరింత బలపడ్డాయని, అక్రమాలకు న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనే విషయం మరోసారి రుజువైందని వారు పేర్కొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188